Reg. No. 1118. పత్రికా రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Saturday, 14-8-43 No. 114

ప్రజా సహకారం కావాలంటే ప్రభుత్వవిధానం మారాలె

న్యూఢిల్లీ, ఆగస్టు 13:—

నేడు స్టేటుకౌన్సిలులో ఆహారసమస్యను గురించి చర్చ జరిగినప్పుడు పండిత హృదయనాథ కుంజ్రూగారు మాట్లాడుతూ, ప్రభుత్వం రీవిషయమై అవలంబిస్తూవుండే పద్ధతి మారితేనేగాని ప్రజల సహకారం లభించదన్నారు. జాతీయప్రభుత్వ సంస్థాపనవల్ల ఈ సమస్య పరిష్కారమగుతుందన్నారు. సర్ జే. పి. శ్రీవాస్తవగారు ప్రజల సహకారాన్ని ఆశిస్తూ మాట్లాడారు.

శ్రీ ఎన్. కె. దాస్‌గారు మాట్లాడుతూ ఒరిస్సాలో గూడా ఆహారధాన్యాలకొరత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇక సింహళానికి ఎగుమతులు, మిలిటరీ క్రయాలవల్ల బెంగాల్‌లో విపరీత పరిస్థితి యేర్పడింది. ప్రభుత్వంవారికి దూరదృష్టి మృగ్యమైనందువల్లనే బెంగాలు కీగతి పట్టింది. తుక్కుటబ్బాల్లో ఏమున్నా అన్నపు మెతుకులు దొరుకుతవేమోనని ఆశతో వెతికే అభాగ్యులు యెంతోమంది నా కండ్లబడ్డారు. మిలిటరీవాళ్లు వాళ్లకు కావలసినవి కొనుక్కోవద్దని యెవ్వరూ అనరు. అయితే పొరావసరాలుగూడా దృష్టిలో నుంచుకొని అవసరమైనంతవరకే కొనుక్కుంటూ ఉండాలి. వంగదేశాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి నిల్వనూ, ధరలను కంట్రోలులోకి తేవాలి. దీనికితోడు సస్యాభివృద్ధికి గూడా పాటుపడాలి.

రేషనింగ్ విధానం

సర్ రామునిమానన్ గారు మాట్లాడుతూ వెంటనే పట్టణాల్లోనూ, తర్వాత గ్రామాల్లోనూ రేషనింగ్ అమలు జరపటం ప్రభుత్వ విధానంగా ఉన్నట్లున్నదన్నాడు. కొచిన్, తిరువాంకూరు, బొంబయి, పూనాల్లో రేషనింగ్ జయప్రదంగా నడుస్తోంది. ఢిల్లీలో గూడా అమలుపరచి రాష్ట్రాలకు దారి చూపించాలని, అన్నారు.

ఒక పద్ధతి లేదు

పండిత హృదయనాథ కుంజ్రూగారు మాట్లాడుతూ ఇల్లా చెప్పారు:—

భారత ప్రభుత్వానికి ఇదమిత్థమని ఒక విధానము లేకపోవటమువల్లనే ఈ అధ్వాన్న స్థితి వచ్చింది. బెంగాలుకు కావలసినంత సహాయము చెయ్యటానికి నా కేమీ ఆక్షేపణలేదు. కాని అట్టి స్థితిలోనే ఉన్న మలబారు, కొచిన్, తిరువాంకూరుల సందర్భములో ప్రభుత్వము ఏం చేసింది, అని అడుగుతున్నాను. భారత ప్రభుత్వము బెంగాలుకు పరఫరాచేసిన ఆహారధాన్యాలు సమంగా సర్దబడుతున్నవో లేదో తెలియదు.

బెంగాల్ స్థితి

బెంగాల్‌లోని నేటి విపరీతస్థితికి గవర్నరుయొక్క మంత్రులయొక్క చేతగానితనమే. బెంగాల్‌లో ఎంతసరుకు ఉందో ఎల్లా ఖర్చు చెయ్యబడుతోందో కచితంగా ప్రభుత్వసభ్యుడు చెప్పాలి. బీహారు, ఒరిస్సా, ఆస్సాంలలోకొన్న ధాన్యాన్ని సరసమైన ధరలకు అమ్మటానికి ఏమి ఏర్పాట్లుచేశారు. లేక ఈపంపినసరకు అంతా లాభాపేక్షల నిమిత్తం దాచివెయ్యబడుతోందా? బెంగాల్‌కు ఇంత సరఫరా జరుగుతూన్నా కలకత్తాలో ఆహారపదార్థాల ధరలు ఎంతమాత్రం తగ్గకపోవటం నాకేమీ అర్థం కావటంలేదు.

చేతగాదూ!

ప్రభుత్వం చెబుతూన్నంత అసమర్థంగా లేదు. గాంధిగారిని నిర్బంధించటానికి, ఆయనతో ఎల్లాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు సాగనియ్యకపోవటానికి సర్వాధికారాలు సంపాదించుకొన్న ప్రభుత్వం, శక్తివంతమైన ప్రభుత్వం, ఆహారవిధానంలో రాష్ట్రప్రభుత్వా" చెప్పినట్లు వినేట్లు చెయ్యలేదంటే ఎవళ్లయినా నమ్ముతారా? ప్రజలు తిండిలేక మలమలమాడి చచ్చిపోతూంటే రాష్ట్రీయ స్వాతంత్ర్యానికి భంగం వస్తోందేమోనని శవభిలు చెయ్యటం కూడదు. భారత ప్రభుత్వ చట్టం క్రింద గవర్నరు జనరల్‌కు ఇవ్వబడిన అసాధారణాధికారాలు అన్నీ ఆహార అధ్వాన్నస్థితి బాగుపడటానికి ఉపయోగించకపోవటమూ ఒక దాచుకున్నాతో ఆగోచరంగా ఉంది. ఈ సందర్భంలో ప్రజలకు భారతప్రభుత్వ విధివిదితమే. వైస్రాయి ఈ సందర్భంలో తనకియ్యబడిన అధికారాలను వినియోగించనంటే తనశాఖాధికారులను ఆహారసభ్యుడు ఆయనకే కట్టబెట్టి పారుకోవచ్చు. కొన్ని రాష్ట్రప్రభుత్వాల ఆహారధాన్యాలలో లాభపాటి వ్యాపారం సాగిస్తున్నా యనేందుకు నాకు ఆధారముంది. అట్టి రాష్ట్రప్రభుత్వాల విషయంలో కేంద్రప్రభుత్వం గట్టిచర్య తీసుకోకతప్పదు. వ్యక్తులకంటె వీళ్ల ఎక్కువాలేదు.

ఇక ఆహారపదార్థాల దిగుమతుల విషయం వివరాలు సభవారికి తెలియజెప్పాలి. గోధుమపంట పండుతూన్న క్షేత్రం, ధాన్యంపంట 1942-43 లో గత ఐదేండ్ల సగటు పంటకు తక్కువేనని ఇండియన్ ట్రేడ్ జర్నల్ తెలిపిన అంకెలు ఋజువు చేస్తున్నాయి. రాష్ట్రాలయొక్క ప్రజలయొక్క అత్యంత సహకారాన్ని చేకూరటానికి భారతప్రభుత్వవిధానంలో తీవ్రమైన మార్పురావాలి. జాతీయప్రభుత్వస్థాపనతో ఇది సాధ్యపడుతుంది. కేంద్రక్రియాసంస్థ

(4 వ పేజి చూడుడు)

దక్షిణాఫ్రికాకు బియ్యం ఎగుమతి

కలకత్తా వాణిజ్యసంస్థల తీవ్రమైన అసమ్మతి

కలకత్తా, ఆగస్టు 13:—

బెంగాలు నేమనలు ఇండియను ముస్లిం, మార్వారీ వాణిజ్యసంఘాలవారు కలసి యీ వాళ్ళ కలకత్తానుంచి యిండియా ప్రభుత్వం వారి కిటుల వక తంతివార్తను పంపారు:—

ఇండియాలో ఏ రాష్ట్రంనుంచిన్నీ కూడా బియ్యమును యితర దేశాలకు పంపకూడదని ఇటీవలనే ప్రభుత్వంవారు ప్రకటించారు. దీనికి విరుద్ధంగా బెంగాలునుంచి యిటీవల బియ్యమును అత్యధికంగా దక్షిణాఫ్రికాకు ఎగుమతిచేశారని తెలిసింది. దక్షిణాఫ్రికా ప్రభుత్వంవారు ఆ దేశంలోవున్న భారతీయులను మిక్కిలి అవమానకరంగా చూస్తున్నారు. వీరిపట్ల అధికమైన దుర్భాగ్రహమును కనబరుస్తున్నారు. వీరికి అర్థికంగా కూడా అధికమైన నష్టము కలిగేలాగు చేస్తున్నారు. ఇటువంటిఆఫ్రికా దేశానికి యిండియానుంచి బియ్యమును ఎగుమతి చేయడంకంటె భారతదేశమువట్ల అధికమైన అవజ్ఞతను చేదీకూడా వుండదు. ఇండియాలో ప్రజలు తిండిలేక మాడిపోయే దుస్థితికి పాలుకాకుండా వుండటానికి వారికందరికిన్నీ ఆహారపదార్థాలన్నిటిని పూర్తిగ సమకూర్చడం భారతప్రభుత్వానికి ముఖ్యతమమైన కర్తవ్యమే అయినప్పటికి వారిబాధ్యతను లక్ష్యం చెయ్యడమే లేదు. ఇండియాలో వున్న ఆహారపదార్థాలను విదేశాల వారి భోజనాలనిమిత్తం విదేశాలకు ముఖ్యంగా భారతీయులకు ప్రతికూలంగా వున్న దక్షిణాఫ్రికా వంటి దేశాలకు పంపించడము మిక్కిలి గొప్ప అన్యాయమే. గనక్కయిండియా ప్రభుత్వంవారు యిటుపైని యీ పద్ధతిని పూర్తిగా వదులుకోవలెను. ఈ పద్ధతివల్ల భారతీయులకు ప్రబలతమమైన హాని కలుగకమానదు.

ఇండియాలో చాలమంది ప్రజలు తిండిలేక మాడిపోతున్నారు. తిండిలేక పోవడంవల్ల ప్రతిరోజూ అనేకమంది చనిపోతున్నారు. ఇటువంటి స్థితిలో యిదివరకు తాము చేసిన వాగ్దానమును భంగపరచి ప్రజలకు ముఖ్యంగా కావలసిన ఆహార పదార్థములను కూడా వీరు విదేశాలకు పంపడంకంటే గొప్ప అన్యాయం మరేదీకూడాలేదు.

స్టేటు కౌన్సిలులో విరామ తీర్మానము

అధ్యక్షుని ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 14:—

కౌన్సిలు ప్రెసిడెంటు సర్. మెకంజ్ దాదాభాయిగారు రానందువల్ల సర్. డేవిడ్ దేవదాస్‌గారు ఇవాళ అధ్యక్షత వహించారు. ఇవాళ పదినిమిషాలుమించి సభ జరగలేదు.

కాలికరగారు కలకత్తానుంచి దక్షిణ ఆఫ్రికా బియ్యపు ఎగుమతి ఆదలేకపోయిన భారత ప్రభుత్వవైఖరిపై విరామతీర్మానము తేగా అధ్యక్షులు నిరాకరించిరి.

సభలో ఉన్నంతవరకూ తమకు అధ్యక్షుని అధికారాలు అన్నీ వున్నవనీ, కాని సభ సమావేశమయ్యేముందు ఇచ్చే ప్రశ్నలు తీర్మానాలు, అజ్జర్నమెంటు తీర్మానాలు తీసుకొనేందుకు తమకు అధికారం లేదనీ, సమావేశానికి ముందు ఇవ్వబడిన ఈ విరామ తీర్మానాన్ని అడ్మిటుచేసుకొన వీలులేదనిరి. అధ్యక్షులు అంగీకరిస్తే ఈ దఫా సమావేశంలో చర్చించవచ్చునన్నారు.

భారత అసెంబ్లీవారు ఆమోదించిన యుద్ధప్రమాద పరిహార బిల్లు సభవారిఎదుట ఉంచబడెను.

సభను శుక్రవారందాకా వాయిదా వేస్తూ సభ అంతకుముందు అవసరమైతే నోటీసు ఇవ్వబడునని అధ్యక్షులు తెలిపారు.

భారతశాసనసభ

న్యూఢిల్లీ, ఆగస్టు 13:—

డా॥ అంబేద్కరుగారు ప్రతిపాదించిన యుద్ధప్రమాదితులకు పరిహార భీమా బిల్లు అసెంబ్లీవారు ఇవాళ ఆమోదించారు.

తదుపరి ఢిల్లీ యూనివర్సిటి బిల్లులోని మరికొన్నిక్లాజులపై చర్చజరిగి నాకు మంగళవారం నాటికి సభవాయిదా వేశారు.

చర్చిలు రష్యా పోవచ్చును

ఆండర్సనుగారు బ్రిటనుకు తిరిగివచ్చిరి

క్విబెక్, ఆగస్టు 13:—

బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు రష్యా పోదురని కనడాలో వార్త పుట్టినది. ఈ వార్త ఇంకను ధ్రువపడలేదు. "చర్చిలు రూజ్వెల్టు స్టాలిను ముగ్గురు కలసి ఒకచోట సమావేశమగుటకు ఉండు విలువ చర్చిలు రష్యా పోవుటకు ఉండదు. ఐనప్పటికి వారు రష్యా పోవుటవల్ల రష్యాకు బ్రిటను అమెరికాల పట్ల గల అపోహలు తొలగవచ్చును. ఇది చాలా వాంఛనీయము" అని వాషింగ్టనుపోస్టు పత్రిక వాఖ్యానము చేసినది.

చర్చిలుగారితో సంభాషించుటకై క్విబెకుకు పోయిన కనడా మంత్రులందరు ఒటావాకు తిరిగివచ్చిరి. కనడా ప్రధాని మెకెన్జీగారు మాత్ర మింకా అక్కడనే ఉన్నారు.

చర్చిలుగారి తోపాటు కనడాకుపోయిన సర్ జాన్ ఆండర్సనుగారు బ్రిటనుకు వచ్చివేసిరి. అమెరికా సంయుక్తరాష్ట్రములకు పోయి ఆ దేశపు యుద్ధశాఖ మంత్రియగు స్టిమ్సనుగారితోను ప్రధాన సైనికాధికారియగు మార్షల్‌గారితోను ముఖ్య విషయములనుగురించి సంప్రతించి అచ్చటినుండి కనడావచ్చి చర్చిలు గారితోను కనడా యుద్ధమంత్రివర్గముతోను ఆ విషయములను చర్చించి కనడానుండి వీరు బ్రిటనుకు దయచేసిరి.

ఆక్సిసు దేశములు సంధి కోరలేదు

ఆక్సిసుదేశము లింతవరకు నికరముగా సంధి చేసికొను సంసిద్ధతను ఎప్పుడు వెలడించలేదు, అని అమెరికాసంయుక్తరాష్ట్రముల విదేశమంత్రి కార్డెల్‌హుల్ గారిద్వారా సమాచారము తెలిసినది. ముసోలినీయు ఇతర ఇటాలియను ఫాసిస్టు నాయకులు ఇటలీనుండి వడిలి పోయిరనువార్తను ధ్రువపరుపదగ్గ ఆధారము లేదియు హుల్ గారికి లభించలేదు.

క్విబెక్, ఆగస్టు 14:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల ప్రధాన సైనికాధికారులు కనడా బ్రిటనుల ప్రధాన సైనికాధికారులతో సంప్రతించుటకై కనడా వచ్చిరి.

రెండాజో అమెరికను సేనలు ఆక్రమించినవి

లండను, ఆగస్టు 13:—

అమెరికనుసేనలు నేటివుదయం రెండాజో ప్రవేశించినవని ఆల్జియర్సు రేడియోద్వారా అధికారప్రకటన వెలువడింది. శత్రుసైన్యాల ఉపసంహారం జరుగుతున్నది. సిసిలీలో మొత్తం లక్షా ఐదువేల అక్షసైనికులు ఖైదీలైనారు.

ముస్సోలినిగిపోయెనా?

న్యూయార్కు పోస్టు పత్రికవార్త

న్యూయార్కు, ఆగస్టు 13:—

రోగార్నునుంచి ప్రయాణం చేసిన ఒక జలాంతర్గాములో ముస్సోలినీ ప్రయాణం చేస్తూఉండెననీ మిత్రవిమానాలు దాన్ని కనిపెట్టి బాంబులువెయ్యగా అది మునిగిపోయిందనీ న్యూయార్కు పోస్టుపత్రిక ఒక వార్తను ప్రచురించింది. బ్రతికివచ్చిన వాళ్ళను ఆడుగగా మునిగిపోయిన వాళ్ళలో ముస్సోలినీ ఒకడని చెప్పారు.

లండను, ఆగస్టు 11:—

ఇంకొక్కడ నుంచీ పైవార్తకు ఆధారం కనిపించలేదు.

రోముమీద అమెరికను విమానాల దాడి

మిలాను ట్యూరినుకూడా బాంబు చేయబడెను

రోము, ఆగస్టు 13:—

పశ్చిమోత్తర ఆఫ్రికాలోగల అమెరికను విమానదళములకు చెందిన బరువు బాంబర్లు ముఖ్యరకం బాంబర్లు అధిక సంఖ్యాకముగా శుక్రవారంనాడు రోమునగరంనందలి రైల్వే యార్డులను తీవ్రముగా బాంబుచేసెనని ఆల్జియర్సునుండి అమెరికనుల ప్రకటన ప్రసారం గావింపబడెను. లిట్టోరియా, సాన్‌లారెంజోలయందలి రైల్వేయార్డులు కూడా బాంబుదెబ్బలకు గురియైనవి. అమెరికను విమానాలే యీ దాడులు జరిపినవి.

ఇటలీ రైల్వేలకు ముఖ్యకేంద్రము

రోమునగరము ప్రభుత్వ ప్రధానస్థలమే గాకుండా ఇటలీయందు పలుభాగాలలో నడిచే రైల్వేలకు ముఖ్యకేంద్రస్థానమై కూడా యున్నది. నగరము పరిసరములలో యుద్ధసామగ్రి తయారుచేసే అనేక ఫాక్టరీలు కలవు. నగరము మధ్యలో 6 పెద్ద రైల్వే స్టేషనుల మరమతు కర్మాగారాలు కలవు. సైబరునది యిరువైపుల పెద్ద బారకాసులు యున్నవి. నగరముచుట్టూగల వలయములలో విమానాశ్రయాలు విమానోత్పత్తి ఫాక్టరీలు రసాయన కర్మాగారములు యుద్ధపరిశ్రమల ఫాక్టరీలున్నాయి.

మిలాను ట్యూరినులపై దాడి

వెనుక ఎన్నడూ లేనంత అధికసంఖ్యగా బ్రిటిషువిమానాలు నిన్నరాత్రి ఉత్తరఇటలీ మీదికి దాడి వెళ్లెను. మిలానులో పరిశ్రమల ఫాక్టరీలకును రహదారులకును బలముగా బాంబుదెబ్బ తగిలెను. మరికొన్ని విమానాలు ట్యూరినులో లక్ష్యాలపై దెబ్బ తీసెను. ఉత్తర ఇటలీలో వాతావరణము బాగా నుండెను. బాంబులులక్ష్యాలకు సూటిగా తగిలినట్లు సమాచారం తెలుస్తున్నది.

మిత్రసేనలు విశేషముగా సాయుధశకటముల దళాలను విరివిగా విమానాలను వాడుతూ నాకాదళముల సహకారముతో తీవ్రముగా దెబ్బతీస్తున్న కారణమున ఇటలీ జర్మనీసైన్యాలు ఎట్నాపర్వత శిఖరము తూర్పుగా మరికొంతదూరము ఉపసంహరించవలసి వచ్చిన దని ఇటాలియను ప్రకటన దెలిపెను.

సిసిలీ-ఈశాన్యకోస్తావైపు నాకాదళాల ముట్టడి

అమెరికా నాకాదళాలు సిసిలీ యీశాన్యకోస్తాభాగమును మెరినాడీపట్టి అనే చోటు గరకు ఫిరంగులు కాలుస్తూ ముట్టడించాయి అని అధికారికత్వా ప్రకటింపబడెను. మెరినాడీపట్టి అనే స్థలము మెస్సీనాకు దాదాపు 80 మైళ్లదూరమున నున్నది. కోస్తావద్ద ఒక ముఖ్యమైన సౌరంగము బహుశా పాడైయుండునని దెలుపబడుచున్నది. బ్రిటిషునావలు సోమవారం అర్ధరాత్రికి పూర్వము టోర్మినా, క్యాపెల్లీ అను స్థలములలో రోడ్లను కడుదారుణముగా ఫిరంగిగుండ్లకు గురిచేసెను. ఈ నావలపై కోస్తా ఫిరంగులు ప్రేల్చబడెను.

మంగళవారంనాడు మళ్లీ క్యాపెల్లీ ప్రాంతము ఫిరంగులకాల్పులకు గురిచేయబడెను.

సిసిలీ ఖాళీచేసే ఆక్సిసుసైన్యాలకు కష్టాలు

ఉత్తరాఫ్రికా మిత్రకార్యాలయంనుండి రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాస్తున్నాడు. మెస్సీనా జలసంధిద్వారా సిసిలీలో నుండే తమ సైనికులను యుద్ధసామగ్రిని జర్మనులు సుభముగా ఖాళీ చేయుచుండునట్లు మిత్రవిమానాలు నాపలు తదేకదృష్టితో కాపు కాస్తున్నవి. ఈ జలసంధిలో అక్షసేనలు కొంత ఎక్కువయినపుడు చిన్నపడవలలో ఖాళీచేయబడుచున్నందున మిత్రపోరాటవిమానాలు బాంబర్లు వాటిని గమనిస్తునే యున్నవి. చిన్నపడవలలో రాత్రిసమయమున శత్రుసేనలు పంపబడుటను పూర్తిగా ఆపుట కష్టమేయని మన విమానదళములకు తెలిసియే యున్నది. సుశిక్షితులైన తమ సైనికులను జర్మనులు యీ విధముగా రాత్రిపూట పంపివేయుటానికి బహుశా యత్నించవచ్చును. ఇందులకై ఉపయోగింపబడుచు పడవలకు కొంతరక్షణ నొసగు ఉద్దేశ్యముతో ఆక్సిసువారు మెస్సీనా జలసంధి యిరువైపులనుండి విశేషముగా విమానఘ్నశతఘ్నులు ప్రేల్చుచున్నారు. వారు పోరాటవిమానాల సహాయముకూడా విశేషముగా రప్పిస్తున్నారు.

ఆక్సిసు ఖైదీల మొత్తం 180000

సిసిలీలో పట్టుపడిన ఆక్సిసు ఖైదీల మొత్తం 180000 అయి యున్నది.

వియాజ్మా సమీపంలో సోవియటు ఉద్ధతి

మాస్కో, ఆగస్టు 13:—

స్మాలెన్స్కరంగ ఉత్తరభాగమున వియాజ్మాప్రదేశమున రష్యనులు క్రొత్త యుద్ధము ప్రారంభించిరి. వియాజ్మాకు దక్షిణమున స్పాస్‌డెమాన్స్కా చుట్టుగల పల్లములు యుద్ధమునకు నెలవులైన సంగతి నేడు వెలువడిన సోవియటు ప్రకటనలోను కలదు. స్పాస్‌డెమెన్స్కా వాయవ్యమున నుండి బయలుదేరిన రష్యనుసేన జర్మను దుర్గరేఖను ఛేదించి 21 మైళ్లు వెడెల్పుగల ప్రదేశమీదుగా అప్పుడే 12 మైళ్లు దక్షిణముగా చొచ్చుకొని వచ్చెను. స్పాస్‌డెమెన్స్కా ఆగ్నేయమునుండి బయలుదేరిన రష్యనుసేన వాయవ్యముగా శత్రురక్షణలకు నిర్మూలముచేయుచు 10 మైళ్లు ముందరకువచ్చెను. ఈ వివరములన్నియు సోవియటు ప్రకటన ద్వారా వెలువడినవే.

బ్రియాన్స్కు ప్రదేశము

బ్రియాన్స్కుకు పోవుమార్గమున ఆనుకు రక్షణస్థానమగు కొరాచేవుకు రష్యనులు సరిగా నాలుగున్నరమైళ్ల దూరములో నున్నారు. కొరాచేవు పట్టుపడిన తర్వాత బ్రియాన్స్కు వంకకు సోవియటుసైన్యము, నల్లేరుపై బండివలె నిరాటంకముగా సాగిపోవచ్చును. ఇక్కడ సోవియటుసేనల ఉరవడిని నిరోధించుటకై శత్రువు ఎక్కువగా బాంబు విమానము పంపి బాంబు ప్రయోగము చేయుచున్నాడు ఎంత విమానసహాయమున్నను శత్రువు పలిపిన తిరుగుదాడులలో ఇంతవర కొక్కటియైనను ప్రయోజనకారి కాలేదు.

ఖార్కావు - బ్రియాన్స్కు రైలుమార్గ విచ్ఛేదయత్నం

ఖార్కావు - బ్రియాన్స్కు రైలుమార్గమును బ్రియాన్స్కుకు 50 మైళ్ల దక్షిణమున ఛేదించుటకు గాను డిమిట్రావస్కునుంచి సోవియటుసేన అతివేగంగా వచ్చుచున్నది. డిమిట్రావస్కు కొరాచేవుకు 20 మైళ్ల దక్షిణమునున్న పట్టణము. ఈ రైలుమార్గమును ఛేదించి ఖార్కావు బ్రియాన్స్కు ప్రదేశములలోని శత్రుసేనలకు పరస్పరము సంబంధము లేకుండచేయుటకు రష్యనులు ఎత్తిన ఎత్తు చాలా దూరాలోచనతో కూడుకొన్నది.

యుక్రేనురంగము

యుక్రేనులో ఖార్కావునగరము యొక్క ఎల్లలలో రష్యనులు పోరుసాగించుచున్నారు. వాయవ్యదిశను, ఆగ్నేయదిశను సుప్రసిద్ధమగు జర్మను సేనలు చిక్కుపడి దిక్కు కానకపడుచున్నవి.

ఖార్కావునుండి పైర్వృతిగా పోల్టావాకు పోవు రైలుమార్గము ఒకచోట సోవియటు స్వాధీనమయ్యెను. అన్నిచోట్ల సోవియటు స్వాధీనము కాకుండ దానిని రక్షించుకొనుటకై చాలా టాంకు దళములను శాల్ప లదళములను విమానములను జర్మనులు వాడుచున్నారు. చాలా జర్మను విమానములు కొట్టుపడినవి.

ఆర్కటిర్కాకద్ద శత్రువుచేసిన తిరుగుదాడి కొనసాగలేదు. సోవియటు టాంకులు విశేషమగు నష్టము కలిగించెను. ఇంకొక చోట 4 వేల మంది శత్రుసైనికులు ఈల్చిరి. శత్రుసైనికులను జేరవేయు నావలు రెండు నల్లసముద్రములో మునుకపెట్టెను.

రష్యాలో ముఖ్యమగు ఒడంబడిక

సెప్టెంబరులో జరుగును

లండను, ఆగస్టు 13:—

అమెరికనురేడియో వ్యాఖ్యాత యిటులు చెప్పెను:— "సెప్టెంబరు నెలలో రష్యాతరపున ఒక గొప్ప అధికారి లండనుకు వచ్చి బ్రిటిషు ప్రభుత్వముతో అతిముఖ్య విషయమై సంభాషణలు జరుపును. ఆ లోపుగా రష్యా చెకోస్లావేకియాతో ఒక ఒడంబడిక చేసికొనును, చెకోస్లేవేకియాపట్ల రష్యా, భవిష్యత్తునందవలంబించువైఖరి ఆఒడంబడికలో నిర్ణయమగును. యూరోపు మధ్యభాగంలోని ఇతర దేశములతోగూడ, రష్యా, చెకోస్లేవేకియాతో వ్యవహరించురీతిగానే వ్యవహరించగలదు.

* * *

బ్రిటనులో క్రొత్తరష్యన్ రాయబారి

మెయిస్కీగారికి బదులు

బ్రిటనులో రష్యన్‌రాయబారిగానుండిన మెయిస్కీగారిస్థానము రష్యాలో సహాయ విదేశాంగ మంత్రిగా నియమితులైరి. వారి బదులు బ్రిటనులో రాయబారిగా పనిచేయుటకు రష్యా ప్రభుత్వం ఫియడోరోవు నేవుగారిని నియమించెను.



ఖటావ్ వాయల్సు మనదేశములోనే గాక విదేశాంతరములయందు కూడ అత్యంత ఆదరము పొందుచున్నవి. 65 సంవత్సరములు పైబడిన ఖ్యాతిగల మిల్లులలో తయారయిన ఈ వాయల్సుయొక్క అద్భుతమైన నునుపూ, నేతా, పనితనమూ ఇతర వాయల్సులో లభించనేరవు.

ఖటావ్ వాయల్సు

అద్దకముపేసినవి, రంగువేసినవి, మెర్సిరైజు చేసినవి.

దిఖటావ్ మెకన్టైల్స్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ, లిమిటెడ్, బొంబాయి.



అజాక్స్ గాజుకాగితం

భారతపరిశ్రమలకు వుపయోగపడుచున్నది

అన్నివిధములైన ఇంజనీరింగ్ పనులకు అజాక్స్ గాజుకాగితములు చక్కగా ఉపకరిస్తవి. లోహాలు కానివ్వండి, తోలే కానివ్వండి, కొయ్యపని కానివ్వండి ఎందుకైనా సరే ఇవి బహు బాగుగా పనికి వస్తవి.

ఇతర దేశాలలో నుండి దిగుమతి అయ్యే రకాలలో దేనికి ఇది తీసిపోదు. నేడు పెక్కు యుద్ధ పరిశ్రమలు అజాక్స్ గాజుకాగితంతోనే ఒకటవ రకమైన వస్తువులను ఉత్పత్తి చేస్తున్నవి.

AJAX PRODUCTS LTD.
106, ARMENIAN STREET, MADRAS

దక్షిణఇండియాలో సోల్ సెల్లింగ్ ఏజంట్సు :
సూర్యకిరణ్ అండ్ కో., (ఇండియా) లిమిటెడ్.
పోస్టుబాక్సు నెం. 141 — — — మద్రాసు.

బంగారు వెండి ధరలు

శ్రీరంగపురి, ఆగస్టు 14:— 1-0 గం.

పవరను 1-కి	(టోకు ధర)	52-12-0
పవరను 1-కి	(చిల్లర ధర)	52-14-0
పెట్లా బంగారు	(తులం)	75-8-0
గోల్డు మూసా తులము 1-కి		74-12-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	110-0-0
వెండి తులం 1-కి		1-2 0

"వీనస్" (బ్యూటి లోషన్) ఇది పదిరోజులలో ముఖమునకు మృదుత్వము గలుగజేసి, క్రొత్తకాంతి, వశీకరమైన తేజస్సు నిచ్చును. వెల రు. 3/- తపాలాఖర్చు ప్రత్యేకము; ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయుడు.
ATHRAYA & Co, Thyagarayanagar, Madras

ప్రకటన

మావద్ద శ్రీ కుసుమ హారనాథ్ మరియు శాయిబాబా పుస్తకములు డాలర్లు టిన్ను లాకెట్లు పటములు విగ్రహములు వగయిరాలు అమ్మబడును.
సకలా నాగేశ్వరరావు, ప్రొప్రయిటరు, శ్రీ కుసుమహార స్టోర్సు, గుంటూరు.

నోటీసు

మద్రాసు కార్పొరేషను

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా మద్రాసు సిటీ మునిసిపల్ చట్టములోని 213 వ సెక్షను ననుసరించి, ఎం. అండ్. ఎస్. ఎం. రైల్వే కంపెనీ లిమిటెడ్, వారు యీ దిగువ వివరించిన లెవెల్ క్రాసింగులవద్ద ఆయారోడ్లకు మరమత్తులను కొనసాగించుటకు, అన్నివిధాలైన రాకపోకలకు సదరు రోడ్లు మూసివేయుదురు.

1. వెస్టు లెవెల్ క్రాసింగు - వాషర్‌మన్‌పేట.
18-8-43 తేదీన 22-00 గం॥ ల నుంచి 19-8-43 తేదీన గం. 06-00 ల వరకు

2. రాయపురం 'బి' కాబిన్‌కు ఆనుకొనివున్న బీచ్ లెవెల్ క్రాసింగు.
14-9-43 తేదీన గం. 22-00 నుంచి 15-9-43 తేదీన గం. 06-00 ల వరకు
15-9-43 తేదీన గం. 22-00 నుంచి 16-9-43 తేదీన గం. 06-00 ల వరకు

రిప్పన్ బిల్డింగ్సు, 11-8-1943. } బ. పుల్లారెడ్డి, కమీషనరు

COMMONWEALTH ASSURANCE CO., LTD. FOR PROTECTION AND PROMPT SETTLEMENT
ఆస్తులు రు. 138,83,029 లకు పైగా
జీవితఫండు ,, 31,67,000 లు పైగా
చురుకుగా పనిచేయువారికి కొన్ని ప్రాంతాలలో యింకా ఖాళీలువున్నవి. వివరములకు
బ్రాంచి మేనేజరు, పోస్టుబాక్సు 277, మద్రాసు.

జ్యోతిషము

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి నీళ్లువేసి పంపిన జేమిమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు 1/8/- సంవత్సర ఫలితం నెలవారీ రు 1/12/-.
పండిత సేమాని సోమేశంశర్మ, కాకినాడ.

QUININE SULPHATE TABLETS—5 grs.
100 ... ... Rs. 7
500 ... ... ,, 30
AMERICAN DRUG CO., Post Box No. 2157, Calcutta.

బహిష్టు—శిశోరణంవల్లనైనా, నెలలుతరలడి గానిలచిపోయినచో 'కుమారి' (రిజిస్టర్డు) స్యారంటీగా, హానిలేకుండా, యథాప్రకారంగా ఋతుస్రావమును చేకూర్చును. సంతాననిరోధానికికూడా పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొండి వ్యాధులకు ప్రత్యేకమందు రు 5/-. వి.పి.అ.12. వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M. A.) Tollygunge, Calcutta.

ఫ్యాన్సీ లివర్ రిస్టు వాచి రూ. 13/15/-

నల్లమైన స్టీలుకేసు, 5 సంవత్సరాల స్యారంటీ క్రోమియంతోడు రూ. 13/15/- (తపాలు ఉచితం). రూ. 14/8/- 10 సంవత్సరాల స్యారంటీగల రోల్డు గోల్డు ప్లేటెడ్ 6 రాళ్లు గలది రూ. 16-8-0 స్టీలు కేసులో రు. 18-14-0 (పోస్టేజి 0-12-0 అందు గడియారాలు బహుకారి కొనువారికి పోస్టేజి ఉచితం. ఒక ఖాతాకు ఒకటి మాత్రమే. ఇంగ్లీషులో వ్రాయుడు.
CALCUTTA CLOCK CO. (Sec 396 Post Box No. 12203. Calcutta

కాశ్మీర్ దద్దులఅమోఘనివారిణి

గంటలపంచాంగం

స్వభాను సం॥ శ్రావణ శు॥ పూర్ణిమ
1943 సం॥ ఆగస్టు 15 ఆదివారం
ఆ॥ పూ రా 2-29 శ్రవ సా 4-43 వర్జ్యం రా 9-29 ల 10-58 కు. చంద్రగ్రహణం.
బు॥ ప్రథమ ఆగస్టు 16 సోమవారం
సో॥ బు॥ ప్ర రా 12-13 ధని సా 4-6 వర్జ్యం రా 10-50 ల 12-20 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ శు॥ చతుర్దశి శనివారము

ఆసియాదేశాలు-రూజ్వెల్టు

ఫిలిప్పీను దీవులకు సంపూర్ణ స్వాతంత్ర్యమును వాగ్దానమొనర్చుచు, రూజ్వెల్టు మొన్న గావించిన ప్రకటనకు ప్రత్యేకమగు ప్రాముఖ్యత గలదు. ఫిలిప్పీనులు, పసిఫిక్ సముద్ర ప్రాంతమున, అమెరికా పరిపాలనయందున్న దీవులలో ముఖ్యమైనవి. గత శతాబ్దాంతమున అమెరికా ఈ దీవులను స్పెయినునుండి లాగుకొనినప్పటి నుండియును గూడ, ఫిలిప్పీను ప్రజలు జాతీయ స్వాతంత్ర్యముకొరకు పోరాడుచుండిరి. అమెరికా ప్రభుత్వము, మొదట నీ స్వాతంత్ర్యోద్యమము పట్ల విముఖముగనే యున్నది. కాని 1935 సంవత్సరమున, ఫిలిప్పీను దీవులలో స్వతంత్ర ప్రజాస్వామ్య ప్రభుత్వమును నెలకొల్పుటకు శాసనము గావించి, అమెరికా నాయకులు తమకు గూడ సామ్రాజ్య తృష్ణ ఆవేశించినదను నిందను, కొంతవరకు తొలగించుకొనిరి. అయినను ఆ శాసనము క్రింద 1946. సంవత్సరము జూలై 4-వ తేదీనుండి మాత్రమే ఫిలిప్పీను దీవులకు సంపూర్ణ ప్రజాస్వామ్య ప్రతిపత్తి అమలులోనికి వచ్చును. కాని గత వత్సరారంభమున జపాను వాహినులు సాగించిన విజయయాత్ర ఫిలిప్పీను దీవుల గూడ్రముంచి యెత్తి ఆ యాశల భగ్న మొనర్చెను. అందుచే, అమెరికా సేన లచిరకాలములోనే జపానీయుల తరిమివేసి ఫిలిప్పీనులలో ప్రజాప్రభుత్వమును నెలకొల్పునని రూజ్వెల్టు ఇపుడు గావించిన ప్రకటన, ఫిలిప్పీను ప్రజలకు మరల ధైర్యము గొల్పుననుటకు సందియము లేదు.

రూజ్వెల్టు అధ్యక్షుడీ సమయమున నిట్టి ప్రకటనను గావించుట కేవలము కాకతాళీయము గాదు. జపానుతో పోరాట మెంత కఠినమైనదో, సాలమన్ దీవులయందు అమెరికా అధికారులనుభవపూర్వముగ గనుగొనిరి. దానికితోడు జపాను నాయకులు ఫిలిప్పీను, తూర్పు ఇండియాదీవులు, మలయా, బర్మా మొదలగు ఆక్రమిత దేశములలో ప్రజలకు స్వపరిపాలన మొసగి స్వతంత్ర జాతీయ ప్రభుత్వములు నెలకొల్పెద మని దెలుపుచు పలు విధములగు ఆశలు పెట్టుచున్నారు. తరువాత నా వాగ్దానములు అమలు జరుగునా, జరుగవా యను విషయము వేరు. కాని పరపాలితములగు ప్రజలయందిట్టి స్వాతంత్ర్య వాగ్దాన మెట్టి యుత్సాహమును కలిగించునో జపానీయులు గుర్తించినట్లు మిత్రరాజ్యములు గుర్తించ లేదు. రూజ్వెల్టు మాత్ర మీ రహస్యమును గనుగొని, ఫిలిప్పీను ప్రజల కిపుడు వెనుకటి స్వాతంత్ర్య వాగ్దానమును ధ్రువపరచెను. పసిఫిక్ రంగములయందు, విజయయాత్రను సాగింపదలపెట్టిన అమెరికను సైనిక వాహినుల కార్యము నీ ప్రకటన చాలవరకు సులభ మొనర్చుట నిశ్చయము.

కాని, ఇట్టి దూరదృష్టి, రూజ్వెల్టుయందు తప్ప, ఇతర మిత్ర నాయకులయం దేమాత్రము గన్పించక పోవుట శోచనీయము. ఆంగ్ల దేశమున కాందిశీకులై యున్న హాలండు ప్రభుత్వవర్గము గూడ, సంగ్రామాంత్యమున, జావా బోర్నియో మొదలగు ప్రాచ్య దేశములపై తన ఆధిపత్యమును మరల నెలకొల్పుకొనవలెననియే తపించుచున్నది. బర్మా మలయా దేశములకు సంగ్రామానంతరమైనను స్వపరిపాలనాధికారము నొసగుటకు వాగ్రూపమగు వాగ్దాన మొనర్చుటకు గూడ బ్రిటిషునాయకులు సన్నమిరాయనుచున్నారు. ఇక భారతదేశము విషయము చెప్పనే యక్కరలేదు బ్రిటిషు నాయకులకు నిజముగ సామ్రాజ్యతృష్ణ తగ్గినయెడల, నీ దేశమునకు వెంటనే స్వాతంత్ర్యము నొసగుటకు ఏ విధమగు ప్రతిబంధకమును లేదు. దానివలన, సంగ్రామ నిర్వహణమునకు కోట్లకొలది భారతీయుల హృదయ పూర్వక మగు సహకారము గూడ లభించి యుండెడిది. అట్టి సహకారమును వదలుకొని జాతీయనాయకుల నిర్బంధమునందుంచి అధికారవర్గ సహాయముతో పరిపాలించుటకే బ్రిటిషు నాయకులు నిర్ణయించుకొనిరి గాని, తమ అధికారము నేమాత్రము సడలించుట కిష్టపడుట లేదు. బ్రిటిషు - డచ్చి ప్రభుత్వము లనుసరించుచున్న ఈ వైఖరి, బ్రిటిషు సంగ్రామాశయములపై ఆసియాదేశములం దెట్టి అనుమానముల వ్యాపింపజేయుచున్నవో మిత్రనాయకులేమాత్రము గమనించుట లేదు.

ఇట్టి స్థితికి, అమెరికను నాయకులు ఉపేక్ష చాలవరకు కారణమను విషయము నెవరును కాదనజాలరు. బ్రిటిషు ప్రభుత్వము డు, ఇతర మిత్ర రాజ్యములును, ఈ మహా సంగ్రామమును చాలవరకు అమెరికా సహాయముతోనే సాగించుచున్నవి. ఆసియారంగములయందలి యుద్ధము అమెరికాయొక్క ప్రత్యేక బాధ్యత యని చర్చిలు ప్రధానియే వెల్లడించెను. అందుచే, జపానుపై సంగ్రామము సాగించుటకై మిత్రరాజ్యములు ప్రాచ్యదేశముల యెడల నెట్టి విధానమును అనుసరింపవలెనో సూచించుటకు అమెరికాకు ప్రత్యేకమగు అధికారము గలదు. దూర ప్రాచ్యమునగాని, మరే ప్రాంతమునగాని, అమెరికా ఈ మహా సంగ్రామమును సాగించుట బ్రిటిషు సామ్రాజ్య తత్వమును, ఇతర మిత్రరాజ్యముల సామ్రాజ్యతృష్ణనుబలపరచి ప్రోత్సహించుటకు గాదు గదా. కనుక, ఇండియావంటి దేశములకు వెంటనే స్వాతంత్ర్య మొసగవలెననియు, జపాననుండి లాగుకొను ఇతర ఆక్రమిత దేశములకు సంగ్రామానంతరము స్వపరిపాలనాధికారము నొసగవలెననియు మిత్రరాజ్యముల ఒత్తిడి చేయవలసిన భారము రూజ్వెల్టు అధ్యక్షునిపై నున్నది. అటులగాక, ఇతర ఆసియాదేశముల నన్నిటిని శ్వేతజాతుల సామ్రాజ్య తృష్ణ కర్పించుచు, తాము మాత్రము ఫిలిప్పీనుదీవులకు స్వాతంత్ర్యమును వాగ్దానమొనర్చితిమని, రూజ్వెల్టు ప్రభృతులు సంతృప్తిపడుట కంటె ఆత్మవంచన యుండదు.

జాతీయ ప్రభుత్వ సంస్థాపన

శ్రీ సి. రాజగోపాలాచారిగారి ప్రకటన

మదరాసు, ఆగస్టు 13:—

పసిఫికు సముద్రంలో జరుగుతున్న యుద్ధమునుగురించి బ్రిటను ప్రధానమంత్రి చర్చిలుగారున్ను అమెరికా సంయుక్తరాష్ట్రాల అధ్యక్షుడు రూజ్‌వెల్టుగారున్ను కలసి సంభాషించునప్పుడు వీరిద్దరున్ను యిండియాను గురించికూడా విధిగా సంభాషిస్తారని న్యూయార్కునుంచి వచ్చినవార్తకు సంతోషమును వెల్లడిస్తూ సి. రాజగోపాలాచారిగారు నేడు ఒక ప్రకటనచేశారు.

జపానువారు యిండియాలో ప్రవేశించవలెననిగాని యిండియాకు అపాయమును కలుగజేయదగిన బర్మా, మలయా మొదలైన సమీప దేశాలలో జపానువారు ప్రవేశించవలెననిగాని భారతజాతీయవాదు లెవరున్ను యెంతమాత్రం కోరడంలేదు. తూర్పు రంగంలో మిత్రమండలివా రవలంబించవలసిన యుద్ధ విధానమును స్థిరపరచడమును గురించి రూజ్‌వెల్టు చర్చిలుగార్లకి అమెరికా సంయుక్త రాష్ట్రాలలో జరుగగల సంభాషణలలో భారతరాజ్యాంగ సమస్యనుకూడా వారు భారతజాతీయవాదులకు సంతృప్తి కలిగేలాగు పరిష్కరించగలిగేయడల భారత సేనలు కాంగ్రెసువారున్ను కాంగ్రెసుపట్ల గాఢతమైన విశ్వాసంగల పెక్కుకోట్ల మంది భారతీయులున్నూ కూడా ఈ యుద్ధంలో మిత్రమండలికి సర్వవిధములా మనఃపూర్వకంగా సహాయం చేస్తారు. ఈ లోపులా భం మిత్రమండలికి తప్పకుండా కలుగుతుంది. ఇది మిక్కిలి సులభంగానే జరుగుతుంది. ఇపుడున్న రాజప్రతినిధి కార్యసంఘమును వెంటనే రద్దు చెయ్యవలెను. దానికిబదులుగా తాత్కాలికంగా భారతజాతీయప్రభుత్వమును యేర్పరచవలెను.

సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు బ్రిటను ప్రభుత్వంవారి ప్రతినిధిగా 1942 లో యిండియాకు వచ్చినపుడు బ్రిటనుప్రభుత్వంవారి పక్షమున భారతదేశస్వాతంత్ర్యమునుగురించి కొన్ని సూచనలను కాంగ్రెసువాయకులకు తెలియజేసియుండిరి. కాంగ్రెసునాయకులపుడు యెలాగు వాటిని అవగాహన చేసుకున్నారో అలాగే వాటిని వెంటనే అమలులో పెట్టవలెను.

భావికాలంలో యిండియాకు స్థిరమైన రాజ్యాంగ విధానమును సిద్ధపరిచేటప్పుడు ముస్లిముల జనసంఖ్య మిక్కిలి హెచ్చుగా వున్న రాష్ట్రాలను ఆయా రాష్ట్రాలలోని ముస్లిముల జనసంఖ్యలనుబట్టి మళ్లీ విభజించవలెను. వాటిలో ముస్లిములకు స్వయంనిర్ణయాధికారం వుండవలెను. అనే మరతుకు కూడా బ్రిటనుప్రభుత్వంవారంగీకరించవలెను. బ్రిటను ప్రభుత్వంవారు వెంటనే యీ యేర్పాటులను చేసేయెడల అట్టుపైని లేశమైనా ఆలస్యం జరగనక్కరలేకుండానే భారతరాజకీయ సమస్యను అందరికీ కూడా సంతృప్తికరంగా వుండేలాగు వెంటనే పరిష్కరించడానికి వీలవుతుంది. భారతకాంగ్రెసు నాయకులను యిటుపైని వక్కరోజైనా చెరసాలలలో వుంచవలసిన అవసరం కూడా తొలగిపోతుంది.

ఇండియాలో యిప్పుడు రాజప్రతినిధిగా వున్న లినులిత్‌గో ప్రభువు యిటీవల భారత స్వపరిపాలనమును గురించి చేసిన ఉపన్యాసమును బ్రిటను దేశంలోని పత్రికలుకూడా నిరసించడం ఆశాజనకమే. ఈ విమర్శ చాలా న్యాయమైనదే.

అమెరికాలోని విమర్శకుల అభిప్రాయాన్ని రూజ్‌వెల్టుగారు గమనించినట్టయితేనూ, రూజ్‌వెల్టుగారి అభిప్రాయాలను బ్రిటిషుప్రధాని పాటించినట్టయితేనూ, ప్రాచ్యఖండంలో జరగవలసియున్న సమర సంరంభానికి భారతప్రతిష్ఠంభన పరిష్కారావశ్యకతను సులభంగా గుర్తించగలుగుతారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలపరిధిలో శాసనసభలలో చేయబడిన అనేకప్రసంగాలవల్ల ఇండియాలో ఆహారసమస్య ఎంతటి విషమస్థితిని దాల్చిందో బోధపడగలదు. ప్రస్తుత దేశస్థితిలో తీవ్రరూపందాల్చిన ప్రధానసమస్యలలో ఆహారసమస్య వొకటి.

బొంబయి కార్పొరేషను ఉపఎన్నికలు

ప్రభుత్వం తొలగించిన సభ్యులనే మళ్లీ నిలబెట్టెదరు

బొంబాయి, ఆగస్టు 13:—

బొంబాయి కార్పొరేషనులో 15 మంది సభ్యులు ఒక సంవత్సరంకంటె ఎక్కువ కాలం సభలకు హాజరు కానందున వారి స్థానాలు ఖాళీఅయినట్లు బొంబాయి ప్రభుత్వం ప్రకటించియుండెను. ఈ స్థానాలకు జరుగనున్న ఉపఎన్నికలందు ప్రభుత్వము తొలగించిన వారినే మళ్ళీ అభ్యర్థులుగా నిలబెట్టుటకు బొంబాయి మునిసిపలు కాంగ్రెసు పార్టీ ఈవారాన నిశ్చయించెను. ఈ 15 మంది సభ్యులు ప్రస్తుతము నిర్బంధములోనున్నారు.

రేషనింగు రాకతప్పదు

ఇండియాప్రభుత్వం ఒత్తిడి

రాష్ట్ర ఆహార సమస్యగూర్చి అడ్వైజరు హుడుగారు

మదరాసు, ఆగస్టు 14:—

మదరాసు గవర్నరుగారి అడ్వైజరు సర్ హ్యూహూడుగారు నేడు పత్రికాప్రతినిధులతో ప్రసంగించుచు రేషనింగు అమలు జరుపబడునాయను ప్రశ్నకు బదులుగ, ఇండియా ప్రభుత్వంవారు అన్నిపట్టణాలలో బియ్యం రేషనింగు అమలుజరుప నిశ్చయించిరి. కనుక ఆపద్ధతి అమలు జరుపకతప్పదు అని చెప్పిరి. తానిటీవల జిల్లాకలెక్టరుంతో సభలు జరిపినపుడు తగుయేర్పాటులన్నిసిద్ధం చేయమని ఉత్తరువుచేసి యుంటినని నుడివిరి.

రాష్ట్రంలో ఆహారసమస్యగూర్చి తెల్పుచు ముందుగ దత్తమండలాలలోని స్థితిని పేర్కొనిరి. బళ్లారిజిల్లా (పడమటి కొస భాగం తప్ప) కర్నూలు జిల్లాలలో పడమర అర్ధభాగము, అనంతపురం జిల్లాలో యెస్కబభాగంలో కరవు యెక్కువగనుండి, ఈ ప్రాంతాలలో ముందుపంటగూడ బాగా పండే సూచనలు లేవు. కొంత భాగంలో తిరిగి జనవరిలో వాకలు వచ్చేవరకు పంటలేయుండవు. ప్రభుత్వంవారి కరువు సహాయ కేంద్రాలపై సుమారు 4000 మంది తిండికి ఆధారపడి యున్నారు. యితర జిల్లాలనుండియు, ఇతర రాష్ట్రములనుండి వచ్చిన చోట్లు, జొన్నలు మున్నగునవన్నియు దత్తమండలాలకే పంపుచున్నాము ఇండియా ప్రభుత్వంవారి స్కీము ప్రకారం ఉత్తరదేశాలనుండి కొంతవరకు వచ్చిండియింకను వచ్చుచున్నది. పంజాబునుండి సరకు వచ్చుటకు రవాణా సౌకర్యాలులేవు మనరాష్ట్రంలో ఇతర జిల్లాలందుగూడ జొన్నలు వగయిరాపంట తక్కువే, కాని వండినదంతా దత్తమండలాలకే పంపుట సబబుగనుంది. జొన్నలువగైరా పంటలు యితర జిల్లాలలో సంతృప్తికరంగా నున్నవి. కోయంబతూరు, మలబారు లందు కూడ బియ్యం చాలకుండా నున్నవి. ఇతర జిల్లాలనుండి అక్కడికికూడ పంపుచున్నాము. రాష్ట్రమొత్తంపై బియ్యం పంటలుబాగానే పండగలదు. మొదటికోతలపంట అక్టోబరు లో మార్కెటునకు వస్తుంది, కాని అది పూర్తిగ సరిపోదనిరి.

మదరాసునగరంలో సుమారు రెండు వారాలవరకు సరిపోవు బియ్యం యిపుడు నిల్వయుండునని రి.

టోకువ్యాపారస్తులను తొలగించుట

మదరాసు నగరములో బియ్యము కంట్రోలు పద్ధతియందు టోకువ్యాపారస్తులను తొలగించి, సరకంతా ప్రభుత్వమువారే వశపరచుకొని చిల్లర వ్యాపారస్తుల ద్వారా ప్రజల కందజేయుటకు ఏర్పాటు చేయుచున్నారనియు, సాధ్యమయినంత త్వరలో అది అమలు జరుపబడుననియు చెప్పిరి. కేంద్రశాసనసభలలో రాష్ట్రప్రభుత్వాలపై నిందలను గూర్చి విలేఖరి ప్రశ్నింపగ, మదరాసు రాష్ట్రము బియ్యము సప్లయి విషయములో టు రాష్ట్రముగా నెంచబడి నందున, ఆ నిందలు మనరాష్ట్రానికి చెందవని హుడుగారు తెలిపిరి. బియ్యం ఎక్కువగ నుండి యితర రాష్ట్రాలకు జేసికొనేలాను ప్రకారం యివ్వవలసిన సరకు యివ్వని రాష్ట్రాలకు ఆ నిందలన్నీ. వచ్చే 4 నెలలవరకు బియ్యం, జొన్నలు వగయిరా 8 నెలలవరకు గోధుమలు చెన్నరాష్ట్రానికి జేసికొనేలాను ప్రకారం యివ్వ నిర్ణయించిన కోటాలు యీ రాష్ట్రానికి చాలనే చాలవనిరి. పైన్యానికి, సంస్థానాలకు చెన్నరాష్ట్రంనుండి పంపవలసిన కోటా పంపియుంటిమనిరి.

ప్రస్తుతమున్న కంట్రోలుపద్ధతే క్రొత్త పంటలు వచ్చేవరకు అమలుజరుగునా లేక యీలోగా రేషనింగు అమలు జరుపబడునాయని ప్రశ్నింప యీ కంట్రోలుపద్ధతి స్థిరంగా నుండుననియు, ఇండియాప్రభుత్వంవారు రేషనింగు అమలు జరుపాలని పట్టుదలగా నున్నారు కనుక అది అమలు జరుపబడుననియు, కాని యింతవరకు అధికారరీత్యా తమకేమి రేషనింగుగూర్చి ఉత్తరువులు రాలేదనియు చెప్పిరి.

ధరకుమించిన వసూళ్లు

తంజావూరులోను, యితర చోట్లను గ్రయిను పర్చేజింగు ఆఫీసరులు ధాన్యం బియ్యంకొని అమ్మవలసిన, దినుసుతి చేసుకొనే వర్తకులవద్ద 0-4-0, 0-2-6 చొప్పున సుముయెందుకు వసూలు చేయుచున్నారని యడుగ ప్రభుత్వంవారి ఆదేశములేదని హుడుగారు నవ్వుతూ జవాబుచెప్పిరి. అధికంగా ధరయిచ్చి

ఇండియా రిజర్వుబాంకి గవర్నరు

న్యూఢిల్లీ, ఆగస్టు 14:—

అయిదేండ్లవరకు శ్రీ సి. డి. దేశముఖ్ గారిని ఇండియా రిజర్వుబ్యాంకి గవర్నరుగాను, వజీరుల్ హుసేనుగారిని డిప్యూటీ గవర్నరుగాను నియమించినట్లు యీవాళ ఇండియా గెజిటులో ప్రకటింపబడెను. శ్రీ దేశముఖ్ గారు బ్యాంకి యొక్క ప్రథమ భారతీయ గవర్నరు.

బర్లిన్ పైదాడి

లండను, ఆగస్టు 13:—

మిత్రవిమానాలు గురువారంరాత్రి జర్మనీ మీదికి వచ్చెనని జర్మను వార్తాసంఘము దెలిపెను. అవి బర్లిను మీదకూడా విహరించెనని పై వార్తాసంఘం చెల్లడించెను.

తెనాలిజాలూకాహైస్కూలు విద్యార్థుల సమ్మె

తెనాలి, ఆగస్టు 13:—

నిన్నటిరోజున తెనాలి తాలూకా హైస్కూలు విద్యార్థులు కొందరు కాంగ్రెసు నాయకుల నిర్బంధమునకై తమ అనుమతిని తెలియజేయుచు క్లాసులకు వెళ్లలేదు.

పెదరావూరు గ్రామచావడికి నిప్పు

తెనాలితాలూకా పెదరావూరు గ్రామంలో నిన్నటిరోజున గ్రామచావడికి నిప్పంటించిరి. తెనాలినుండి రిజర్వుదళం వెళ్లి వచ్చినది. నిప్పంటించినవారిని వెతకుచున్నారు.

తెనాలిలో సభలువెట్టరాదని నోటీసు

తెనాలిలో కొంతకాలంవరకు బహిరంగ సభలను జరుపరాదని శ్రీ రాలి చినమ్మయ్య, శ్రీ ఆరవేటి రామయ్య, శ్రీ తెలప్రోలు సుబ్బారావు, శ్రీ కంచర్ల మంగపతిరావు వగైరాలకు నోటీసులు నందజేసిరి.

యితర రాష్ట్రాలలో కొన్ని బియ్యం జొన్నలు వగైరాను స్థానికంగానున్న తక్కువ సరలకు ప్రజలకు అందజేయుటకు లోటు పూర్తి చేయుటకు ఈనిధి ఉపయోగింపబడుచున్నదనిరి. ఈ వసూళ్లు ఆలోటుకి సరిపోవుట లేదనిరి. ఉదహరణకు జయపూరులోకొన్న బియ్యం ఎంత ధరో యిపుడు తెలియదు వారు ఇండియాప్రభుత్వం నిర్ణయించిన అధిక ధరకే మనకు విక్రయిస్తున్నారేమో! అధరకు విశాఖపట్నంలో అమ్మితే కొనేవారెవరు? అందుచే ఏధరకుకొన్నా తక్కువధరకే అమ్ముచున్నామని చెప్పిరి.

మిరపకాయలు, చింతపండు మున్నగు యితర పదార్థాలధరలు జిల్లాలలో తగ్గుచున్నవనిరి. బియ్యం ధర పెరగకుండా యుండుటకే ప్రభుత్వంవారు అన్నివిధాలా ప్రయత్నించుచున్నారు. కనుక కొనుగోలు ఉద్యోగులు అధికంగా ధర నిర్ణయించ లేరనిరి.

ప్ర:—రేషనింగు అమలు జరిపినచో స్వంతబియ్యం స్వంత భూములనుండి తెప్పించుకొనే పెర్మిటులు రద్దు చేయబడునా?

జ:—రేషనింగు పద్ధతిలో అట్టి ప్రత్యేక పెర్మిటు పద్ధతియుండుట సబబుకాదు. అందరికి ఒకేవిధంగా సప్లయియుండాలి. కాని యీ విషయం ప్రస్తుతం ఆలోచింపబడుచున్నది. ఇంకా నిర్ణయం జరుగలేదు.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, ఆగస్టు 14:—

నేడు అందిన మొత్తములు

కాకినాడ జాతీయ విద్యార్థుల సంఘంవారి వసూళ్లు శ్రీ కె. వి. కృష్ణరాజుగారి ద్వారా	రు. 119-14-0
కొవ్వలిగ్రామంవసూళ్లు శ్రీ కొల్లిపర వెంకటేశ్వరరావుగారి ద్వారా	రు. 110-0-0
తూ. గో. జిల్లా కోటిపల్లిగ్రామంలో పారుపూడి కామేశ్వరరావుగారి వసూళ్లు శ్రీ బి. హెచ్. సూర్యనారాయణమూర్తిగారి ద్వారా	రు. 55-8-0
తాడేపల్లిగూడెం వాస్తవ్యులు శ్రీ యం. వి. నరసింహరాజుగారి ద్వారా	రు. 5-14-0
కావలి వాస్తవ్యులు వేమూరి రంగయ్య కుమారుడు వెంకటేశంగారు	రు. 5-0-0
కృష్ణాజిల్లా కడవకొల్లు బోర్డు స్కూలుఉపాధ్యాయులు	రు. 2-0-0
కడవకొల్లు బోర్డుస్కూలు బాలబాలికలు	రు. 2-0-0
కడవకొల్లు వాస్తవ్యులు గుడ్డాల హనుమంతరావుగారు	రు. 1-0-0
కృష్ణాజిల్లా పొట్లపాడు వాస్తవ్యులు యద్దపోతు గంగయ్యగారు	రు. 1-0-0
లోగడవచ్చిన మొత్తం	రు. 4,781-1-3
వెరసి	రు. 5,083-5-3

మరల పర్యటనం జరిపెదను

సర్ విజయాగారి ప్రకటన

కాశీ, ఆగస్టు 13:—

ఆంధ్రమహాసభాధ్యక్షుడు సర్ విజయాగారు రాయలసీమ నిధికి ధనమును సమకూర్చేనిమిత్తం ఆంధ్రదేశంలో అన్నిజిల్లాలలోను మూడువారాలు పాటు సంచారం చేసి కాశీకి చేరుకొని ఈ క్రింది ప్రకటన గావించిరి:—

రాయలసీమనిధికి యిప్పటివరకు 70 వేల రూపాయలు లభించాయి. దీనికి లక్షరూపాయలు లభించవలెనని మొదట సంకల్పం చేశాను. ఈ సంకల్పం నెరవేరేలాగు ఆంధ్రదేశంలోని ప్రజలందరును పెద్దపెద్ద మొత్తాలను యీనిధికి యిటుపైని కూడా యిస్తారని నమ్ముచున్నాను. ఈ నెలాఖరున నేను మళ్లీ రెండవసారి ఆంధ్రదేశంలో సంచారం చేసినప్పుడు లక్షరూపాయిలున్ను పూర్తి అవుతాయని ఆశిస్తున్నాను.


మీ రేజర్లు బ్లేడుల ఖర్చు తగ్గించుకో వలసిన సమయం యిదివరకే వచ్చింది.
రీగల్ వండర్ స్టోన్
కొలది సెకండ్లలో రేజరుబ్లేడుకు పదును పెడుతుంది. వేలకొలది వాడుకదార్లకు లాభించింది. మీరుకూడా ఎందుకు లాభం పొందకూడదు ?
రీగల్ వండర్‌స్టోను 3 సైజులలో దొరుకుతుంది.
చిన్నసైజు (2¼") 1-టి అణాలు 8/- పెద్దసైజు (3") 1-టి రూ. 1/-
(పోస్టులో 3 స్టోన్లవరకు పోస్టు పార్సిల్ చార్జి రు. 0-8-0 లు అధికం.)
మంగలికత్తులకు రీగల్ వండర్ స్టోనులు:- (4" × 1½") ... 1-టి రూ. 1/8/-
(పోస్టు పార్సిలుకు రూ. 0-8-0 లు అధికం.)
రీగల్ యేజన్సీస్, ఆర్నిరోడ్డు, వెల్లూరు. (ఉత్తర ఆర్కాటు.)

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయం, చింతలూరు.
ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా.
శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.
—: బ్రాంచీలు :—
1 కాకినాడ, 2 రాజమండ్రి, 3 పెద్దాపురము, 4 అనకాపల్లి, 5 ఏలూరు, 6 అమలాపురము, 7 తుని, 8 రామచంద్రపురము, 9 గుంటూరు, 10 బెజవాడ, 11 పాలకొల్లు, 12 బందరు, 13 విజయనగరము, 14 తెనాలి, 15 నెల్లూరు 16 భీమవరము 17 కడప, 18 తణుకు, 19 రాజోలు, 20 తాడేపల్లిగూడెం, 21 పొన్నూరు, 22 వరంగల్, 23 చీరాల, 24 కర్నూలు, 25 పిఠాపురము, 26 ఒంగోలు, 27 సికింద్రాబాద్, 28 బిక్కవోలు, 29 రేపల్లె, 30 అరవల్లి.



యుద్ధ పరిస్థితులవలన ఆండ్రూస్ లివర్‌సాల్టు ప్రస్తుతం దొరక్కపోవడం శోచనీయమైన విషయం. అంతర్జాతీయ పరిస్థితులు దక్కుపడిన వెంటనే అది దొరుకుతుంది.

గొప్ప తరగతి గడియారాలు

తక్కువ ధరలకు

గడియారాల దినుసుతో పూర్తిగా నిలబిపోయినా-మేము చవకధరలకే అమ్ముచున్నాము. అభివృద్ధిమైన శాలం చూపును. 5 సం॥ లు వ్యారంటీ క్రోమియం కేసు రిస్టువాచి రూ. 16-8-0 గోల్డైజ్ రూ. 18-8-0. లేడీసైజు రూ. 20/-రోల్డు గోల్డు రూ. 25/- కాల్టాంగ్యులర్ రూ. 30/- శ్రేష్ఠమైనది. 4 జాయిల్సు గలది రూ. 35/- రోల్డు గోల్డు, 10 సం॥ వ్యారంటీ రూ. 38/- పోస్టేజి అ. 10/- పరంటికి అర్డరుయిచ్చినా పోస్టేజి ఉచితము.

H. DAVID & Co., (A. P.)
Post Box No. 11424, Calcutta.

టి. సి. యస్. గోల్డ్ మెటల్ సిని లోలకులు



జత 1½ డు. 3/-12 జతలవరకు వి. పి. చార్జి 10 అ. టి. సి. నాగలింగప్ప అండ్ కంపెని, 280, వాల్‌టాక్సురోడ్డు, పార్కుటౌన్, మదరాసు.
ఏజంట్లు:— శ్రీ కె. యస్. తిమ్మప్పశెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.



అమలులోనున్న జీవితభీమా రు.	2½	కోట్లు
ఎసెట్లు మొత్తం	,, 43	లక్షలు
రాబడి	,, 10	లక్షలు
జీవిత ఫండు	,, 35	లక్షలు
చెల్లించిన క్లెయిములు	,, 20	లక్షలు

దీర్ఘానుభవంగల గొప్ప భారతీయభీమాకంపెని

ఈస్ట్ అండ్ వెస్ట్ ఇన్‌స్యూరెన్స్ కంపెని లిమిటెడ్
ఈస్ట్ అండ్ వెస్ట్ బిల్డింగ్ ఫోర్ట్, బొంబాయి

త్వరలోనే అగ్ని, విపత్తు, నావికా మొదలైన భీమా శాఖలలో పని ప్రారంభించనున్నది.

"లివరెక్స్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

CATARACT
కాటరాక్టు

Degon's EYE-CURE (Regd.) యింతకాలము నుండి యున్న కంటి పొరకును యితర కంటికబ్బులకు గ్యారంటీ అయిన మందు. వేనకువేలు దీని సుగాన్ని పొందారు. అపాయకరమైన ఆపరేషను అక్కరలేదు.
బుడ్డి 1-8 రు. 2/- పోస్టేజి అణాలు 10/-
KAMALA WORKS,
Panchpota, Bengal.

—:జాతక ఫలములు:—

జనన తేది, జననకాల ఘడియలు, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలు పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని, 1 సం॥వరకు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును.
ఆక్కెల్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (పయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

ఆతంకనిగ్రహ మాత్రలు

సేవించి మీ యౌవనమును, సత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు.
అర్ధశతాబ్దముకు మించి ప్రఖ్యాతిబడసిన ప్రశస్తమైన బలవర్ధకౌషధము.
32 మాత్రల డబ్బీ రూ. 1-0-0.

ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజెంట్లు:-శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బెజవాడ. రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు. ఆనందఫార్మసీ, మచిలీపట్టణము. ఆర్. వి. ఎన్. శర్మ, బుక్ సెల్లరు, రాజమండ్రి.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో, కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.
వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన, ఔషధం.
టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.
వెల రు. 1-8-0. పోస్టేజి రు 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC, CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road,
CALCUTTA.

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు

"కవిలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు యింతనెరసినా సరే, అమూలాగ్రంగా పట్టగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 నం॥రములకు పైగా దాట్టర్లచే వాడబడి నిష్ఫాలుచేయబడినది. రంగుచేయడం మాని పెయ్యండి. నేటినుంచే కవిలైన్ వాడడం ప్రారంభించండి. ఇద్దరికీసారు 3-4/-లు, చిన్నకీసారు 2/- మూడుకీసాలు గంటే పోస్టేజి ఉచితం.
ఏజంట్లు:—అప్పా అండ్ కో, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జే. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి

క్రొత్త జీవితము
అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయామెలిన్ 20 వళతాబ్దపుగొప్ప పరిశోధన. అది క్షుణ్ణపరీక్షలు చేసి ఫార్సు చేయబడినది. తారతమ్యగురుత్వము (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును.

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అప్పా అండ్ కో, యస్‌ప్లనేడ్, మద్రాసు.

అనేక విషయములగల ఉచిత క్యాటలాగునకు డయామెలినుకు, పోస్టుబాక్సు నం. 55, డిల్లీకి వ్రాసుకొనుడు.

వర్ధమాన కళాపరిషత్తు
కళాగోష్ఠి

రాచుచంద్రపురం సమావేశం వివరాలు

రామచంద్రపురము, ఆగస్టు 9:—
శ్రీ వర్ధమాన కళాపరిషత్తువారిచే ఏర్పరుపబడిన కళాగోష్ఠి 7, 8 వ తేదీలలో మహాకవి విశ్వనాథ సత్యనారాయణగారి అధ్యక్షతను జయప్రదముగా జరిగినది.
సభకు వివిధ ప్రదేశముల నుండి కవులు, సాహిత్యాభిమానులు పలువురు వచ్చారు. ఆహ్వాన సంఘాధ్యక్షులైన శ్రీ బుద్ధరపు రుహాదేవుడుగారు కవులను, అతిథులనూ ఆహ్వానించిరి.
అధ్యక్షులు సాహిత్యప్రియులైన రామచంద్రపుర వాస్తవ్యులను అభినందిస్తూ, ఇటువంటి సాహిత్యసమ్మేళనములవలననే ఒకరి అభిప్రాయములు యింకొకరు పూర్తిగా తెలుసుకొని, ప్రజలకు సాహిత్యమునందు అభిరుచి కలుగునట్లు చేయుటకు అవకాశము కలుగునని చెప్పారు. చిత్రకళాప్రదర్శనము బహిరంగపరిచారు.
ఆహ్వాన సంఘకార్యదర్శులైన శ్రీ ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారు కార్యదర్శి నివేదిక చదివారు. ఈ వర్ధమానకళాపరిషత్తు కళాపురోభివృద్ధికి కళోపాసకులచే ప్రారంభింపబడింది. కవిత్వము, సంగీతము, చిత్రకళ, నాట్యకళలకు హెచ్చు ప్రాధాన్యమిచ్చుటకు సంకల్పించాము. వీటి అన్నిటియందు అభిరుచి, అనుభవము కలిగినవారు సభ్యులుగా ఉన్నారు.

మధ్యాహ్నంకార్యక్రమం

శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు 'కావ్యత్వసిద్ధిని' గూర్చి ఉపన్యసించుచూ ప్రజాబాహుళ్యమునకు అగమ్య గోచరమైనది, అర్థము చేసుకొనవలెనని ప్రయత్నించినా అర్థముకానిది కవిత్వముకాదని అనుభూతి లేని కవిత్వము కార్యసిద్ధి పొందదని అభిప్రాయము వెలిబుచ్చారు.
శ్రీ మల్లవరపు విశ్వేశ్వరశాస్త్రిగారు నేటి "సర్ రియలిజము" గూర్చి వ్యంగ్యముగా వ్రాసిన తమపాటలను చదివారు.
శ్రీ పిలకా గణపతిశాస్త్రిగారు తమ 'విభ్రాంతామరుకము' నుండి పద్యాలు చదివారు.
ఆనాటి మధ్యాహ్న కార్యక్రమం విశ్వకవిరవీంద్ర మహాకవి సంస్మరణతో ప్రారంభమయింది. విశ్వేశ్వరరావుగారు రవీంద్రుని పై గీతములు చదివారు. శ్రీ జనమంచి కామేశ్వరరావుగారు రవీంద్రుని బాల్యమును గూర్చి ఉపన్యసించారు. విశ్వనాథ సత్యనారాయణగారు రవీంద్ర మహాకవి కవిత్వము విశ్వమానవ కళ్యాణానికి ఎట్లా తోడ్పడినది చెప్పారు.
కందుకూరి రామభద్రరావుగారు, వేటుల సత్యనారాయణగారు, సంపత్ గారు, పాలపర్తి పద్మరాజుగారు, కాకినాడ విజ్ఞానమండలి సభ్యులు కావ్యపఠనం చేశారు. విజ్ఞానమండలి యువకులు జేయుచున్న కృషి వారు నడుపుచున్న నవజ్యోతి వ్రాతపత్రిక ప్రశంసింపబడింది. అన్నామలై విశ్వవిద్యాలయములో సంగీతము అభ్యసించిన అమర్ల సూర్యనారాయణగారు శాస్త్రీయమైన సంగీతము వినిపించారు. శ్రీ పెద్దింటి దీక్షిత భాగవతారుగారిచే రచింపబడిన భారతములోని 'రాయబారము' వారి ప్రియశిష్యులగు సుసూరి సూర్యనారాయణ భాగవతార్ గారు హరికథారూపమున గానముచేశారు. అధ్యక్షులు ఆనాటి కార్యక్రమము ముగిస్తూ శ్రీ దీక్షిత భాగవతారుగారు కవుల ప్రథమ శ్రేణిలోనివారు, వారి రచనలవల్ల హరికథలు సాహిత్యములో అగ్రస్థానము వహించాయి అని చెప్పారు. వారి కవిత్వమునకు వన్నెతెచ్చిన శ్రీ సుసూరి సూర్యనారాయణగారి గాన కౌశల్యమును ప్రశంసించి, పద్యము చెప్పి, ఆశీర్వదించారు.

రెండవదినం కార్యక్రమం

మరునాటి కార్యక్రమంలో శ్రీ దేవగుప్తాపు విశ్వేశ్వరశర్మగారు, శ్రీ మాగంటి వెంకట కృష్ణమాచార్యులుగారు పూర్వకవుల కవిత్వముపూర్వి ఉపన్యసించారు. శ్రీ వెంపరాల సూర్యనారాయణ కావ్యపఠనముచేశారు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు తాము రచించిన 'రామాయణము'లోని భాగములను చదివారు.
అధ్యక్షులు మధ్యాహ్నము 1 గంటకు సభ ముగిస్తూ వర్ధమానకళాపరిషత్ గౌరవాధ్యక్షులైన కేప్టన్ తోలేటి కనకరాజుగారి ఆదరణవల్ల, కార్యదర్శులైన శ్రీ ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి, ముప్పిడి భాస్కర్ రామారావుగార్ల కృషివల్ల మహాసభలు జయప్రదంగా జరిగాయని చెప్పారు. (స్వ వి.)

వ్యవసాయపరిశోధన స్కీములు

మదరాసుప్రభుత్వంవారు యీదిగువ వ్యవసాయపరిశోధనస్కీములు మంజూరుచేసిరి. వేరుశనగవిత్తులు నిలువవుంచినపుడు పురుగు పట్టకుండా చేయుటకు రూ 4,300 అందు 3225 కేంద్ర వ్యవసాయ పరిశోధన సంఘంవారు యిత్తురు.
వేరుశనగ పైగాకి వచ్చే జబ్బులగూర్చి పరిశోధనకు రూ 10,907 నిలువయుంచిన గూర్చిన పరిశోధనకు రూ 1,24,040. చిరుధాన్యాల స్కీములకు కేంద్రసంఘంవారు రూ 3,181, రూ 62,000 యిత్తురు.

కడపలో రేషనింగు స్కీము

త్రాగునీటికి ఇబ్బంది

(మా విలేఖరులవద్దనుండి)

కడప, ఆగస్టు 12:—
ఈ పట్టణములో మునిసిపల్ ఆవరణములోపల 6500 రేషనింగుకార్డులను, పరిసర గ్రామములలో 3500 రేషనింగుకార్డులను బట్వాడా చేయబడినవి. ఈ రేషన్ స్కీము చక్కగా పనిచేయుటకు నెలకు కనీసము 5500 సంచులబియ్యము కావలయునని అంచనా వేయబడెను. కడప డిప్యూటీ కలెక్టరుగారు కడపతాలూకాలో 1000 పుట్లపట్లను; కామలాపురము తాలూకాలో 200 పుట్లను, ఇండియారక్షణ చట్టముక్రింద స్వాధీనపఱచుకొనియున్నారు. కాని బీదజనులకు ముఖ్యమైన ఆహారపదార్థములైన జొన్నలు, రాగులు ఈ పట్టణములో చిక్కనందునను 15 సం॥ పైబడినవారికి దినమునకు ఒక్కపావుబియ్యమే రేషన్‌వల్ల లభించుచుండుటవల్లను బీదజనులకు కూలిపనివారలకు చాల కష్టముగా యున్నది. దీనికితోడుగా కూరకాయలధరలు దినదినమునకు విపరీతముగా హెచ్చుచున్నది. సాధారణ ప్రజల అందుబాటులో లేకుండాయున్నవి. 1 శేరు వంకాయలు 18 పైసాలు మొదలు 21 పైసాల వరకున్నది.

త్రాగునీటికి ఇబ్బంది

దీనికితోడుగా ఈపట్టణములో కొళాయిలద్వారా త్రాగునీరు దినమునకు కొద్ది గంటలవరకు మాత్రమే వదలుటవలనను, అనేక పబ్లిక్ కొళాయిలు మూయుటవల్లను త్రాగునీటికి కరువైనది. ప్రతి కొళాయివద్ద కలహములు బయలుదేరుచున్నది. ఈ విషయమై కడపజిల్లా కలెక్టరుగారు "ఆంధ్రపత్రిక" విలేఖరితో చర్చించుచూ ఈ పట్టణములో త్రాగునీటికఱువును తగ్గించుటకై బుగ్గపంపింగు స్టేషన్‌ను కూడ మరలా పనిచేయునటులు చేయవలెనని కడప మునిసిపల్ చేర్‌పెర్సన్‌గారైన రావుసాహెబ్ పి. శేషయ్య శ్రేష్ఠిగారితో సూచించినటులను, వారు ఆ సలహాను ఆమోదించినటులను చెప్పిరి.

కడపలో మిల్లు స్టాండర్డు గుడ్డల విక్రయం

65860 గజముల మిల్లు స్టాండర్డు గుడ్డలు బీదప్రజలకు విక్రయించుటకై కడప తహశీల్‌దారుగారికి చేరినవి. ఈ పట్టణములో వివిధ ప్రదేశములలో మూడు విక్రయశాలల ద్వారా ఈ స్టాండర్డు గుడ్డలు విక్రయించుటకు తహసీల్‌దారుగారు ఏర్పాటు చేయుచున్నారు.

ధాన్యం దాచినవారిపై చర్య

డ్రయిగ్రెయిన్ ఇన్‌స్పెక్టరుగారైన శ్రీ క. శేషాచార్లుగారు ఈ పట్టణములో పి తిరుపాలయ్యగద్దలుండి 6 పుట్లపట్లును, పి నాగయ్యనుండి 56 సంచుల కందులను, స్వాధీనపరచుకొని ఇండియా రక్షణచట్టముక్రింద ధాన్యమునుదాచి లైసెన్సు లేకుండా విక్రయించినందుకు చార్జి పెట్టిరి.

వెనుకొండ తాలూకాలో "బీదల ధాన్యము డిపోలు"

వెనుకొండ, ఆగస్టు 13:—
ఈ తాలూకాలో, ప్రతి ఫిర్కాలోను ముఖ్యమైన గ్రామములయందు; "బీదల ధాన్యపు డిపోలు" పెట్టుటకు ఏర్పాటులు జరుగుచున్నవి. ఈ తాలూకాలో 12 గ్రామములలో అట్టి డిపోలుంచబడును. ఒక్కొక్క డిపోయందును, ఆ డిపోకు సమీపమున గల గ్రామవాసులకు వారమునకొకసారి ప్రతి కుటుంబములోని జనసంఖ్య పట్టి ధాన్యము యివ్వబడును. ఈ విషయమై సబ్ కలెక్టరుగారును, తహశీల్‌దారును మిక్కిలి శ్రద్ధగైకొని అన్ని ఏర్పాటులు చేయుచున్నారు.
నేటి దినము తాలూకా కచేరియందు, రాగులు, జొన్నలు, 1 రూపాయకు 5 సేర్లు వంతున అమ్మబడినవి.

చిత్తూరు కాంగ్రెస్‌వాదుల విడుదల

చిత్తూరు, ఆగస్టు 12:—
గత సం॥ ఆగస్టు 17 వ తేదినాడు చిత్తూరుజిల్లా నగరి గ్రామమున తంతితీగలను తెంపిరనియు, పోస్టాఫీస్, పోలీస్ స్టేషనులు ముట్టడించిరను పై నేరములక్రింద అరెస్టు కాబడిన శ్రీ కె. ఆర్. కుమారస్వామిశెట్టి, శ్రీ కలిదేరి మునిస్వామి నాయుడుగారు, శ్రీ ఎమ్. సుబ్రహ్మణ్య రాజుగార్లు చిత్తూరు డివిజనల్ మాజిస్ట్రేటుగారిచే విచారింపబడి 18 నెలల శిక్ష, కొరడాదెబ్బల శిక్షయున్ను విధింపబడిరి. వీరు బళ్లారిజైలులో 1 సం॥ వత్సరము శిక్షనుభవించు చుండిరి. వీరి తరపున చిత్తూరుజిల్లా జడ్జిగారి యెదుట పైలు దాఖలుచేయబడగా జడ్జిగారు వీర్లను పైలు పై విడుచుచు మొన్నటిదినం వీర్లను విచారించి అనుభవించిన శిక్ష యే చాలునని వదలివేసిరి.
వీర్లతరపున శ్రీ కె. వరదాచార్యులుగారు వాదించిరి.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

తూ. గో. ఇర్రిగేషన్ కాంట్రాక్టరెన్సులు

కాకినాడ, ఆగస్టు, 12:—
తూ. గో. జిల్లా సంఘకార్యదర్శులిటుల చెబుపుచున్నారు:—
తూర్పుగోదావరి డివిజన్ యెగ్జిక్యూటివు యింజనీరుగారు అక్టోబరు 16, 23 తేదీలలో ఈ క్రింది మకాములలో తమ సాలియానా కాంట్రాక్టరెన్సులు జరుపుదురు.
రయితులు దీనికి ముందుగా సమావేశమై చిత్తుతీర్మానములు చేయుటకు తూర్పుగోదావరిజిల్లా సంఘమువారు యీ దిగువ తేదీలను నిర్ణయించిరి. ఆయా తేదీలనాటికి రయితులచటికి చేరి అర్జీలను యింజనీరుగారికి పంపుటకు సదరు సంఘ కార్యదర్శులవద్ద దాఖలుచేయవలెను.
మండపేట సెప్టెంబరు 2, రామచంద్రపురం 6, కోటిపల్లి 9, జగన్నాథగిరి 12, కాకినాడ 15 తేదీలు.

మదనపల్లిలో ఇండ్లసోదాలు

మదనపల్లి, ఆగస్టు 12:—
నిన్నటిదినం మదనపల్లి పోలీసులు ఈ క్రింద తెలిపినవారి ఇండ్లను, ప్రదేశములను సోదాచేసిరి. ఆక్షేపణ కరమైన కవియు దొరకలేదని తెలిసినది.
శ్రీ నూతి రాధాకృష్ణయ్య శెట్టిగారి యిల్లు శ్రీ టి. యం. శ్రీనివాసరావుగారి యిల్లు, రాటకొండ నరసింహారెడ్డిగారియిల్లు, మదనపల్లి ఖద్దరు భాండార్, మదనపల్లి కమ్యూనిష్టు పార్టీ ఆఫీసు, వెంపస్ ముద్రణాలయము.

హత్య నేరము— మూగమనిషి సాక్ష్యము

రాజమహేంద్రవరము, ఆగస్టు 9:—
విశాఖపట్టణము సెషన్సుజడ్జీగారు యీ సంవత్సరము జనవరి 18-వ తేదీని అనకాపల్లి వాస్తవ్యుడగు బి సన్యాసికి 1942 అక్టోబరు 10వ తేదీని బి. అచ్చాయమ్మ అనునామెను చంపెనని శేరముక్రింద మరణదండనను విధించియుండిరి.
హైకోర్టులో అప్పీలు చేయగా తిరిగి కేసును విచారించమని తూర్పుగోదావరిజిల్లా సెషన్సుజడ్జీగారికి పంపిరి.
ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షమున కోర్టువారు మూగమనిషి కొణతల రామనాయుడుగారిని పరీక్షించిరి. మూగసాక్షి సంజ్ఞలకు అర్థముచెప్పుటకు విశాఖపట్టణము ప్లీడరు శ్రీ యం. కృష్ణమూర్తిగారిని ప్రభుత్వంవారు ఏర్పాటుచేసిరి.
తూర్పుగోదావరిజిల్లా సెషన్సుజడ్జీగారు 7వ తేదీని యీ కేసులో తీర్పుచెప్పిరి. ముద్దాయిపై కేసు ఋజువు కాలేదని అభిప్రాయపడి కేసును కొట్టివేసిరి.
ప్రాసిక్యూషన్ పక్షమున పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారును, ముద్దాయి పక్షమున విశాఖపట్టణపు న్యాయవాది శ్రీ యస్. యస్. త్యాగరాజశాస్త్రిగారును పనిచేసిరి.

శ్రీ వెంకటేశ్వర ఆశక్త శరణాలయం

తిరుపతి, ఆగస్టు 8:—
శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంవారు తిరుపతి పట్నానికి సుమారు రెండుమైళ్ల దూరంలోవున్న ఆక్రాంపల్లి అనే గ్రామం దగ్గర శ్రీ వెంకటేశ్వర ఆశక్త శరణాలయం అనే ఒక శరణాలయాన్ని దాదాపు రెండేండ్లక్రింద స్థాపించారు. ఇందులో ఎక్కువగా మహా భయంకరమైన కుష్ఠువ్యాధికి బలియైన స్త్రీ పురుషులున్నారు. వార్ధక్యంవల్లగాని, అంగవైకల్యంవల్లగాని జీవనోపాధి నార్జించలేని ఆశక్తులుకూడా చాలామంది వున్నారు. మొత్తం ఈ శరణాలయంలో దరిదాపు 120 మంది నివసిస్తున్నారు. వీరందరికి అన్నవస్త్రాదులున్న, ఉండేందుకు ఒక చిన్న ఇల్లుకూడా ఏర్పాటు చేశారు. దేవస్థానం కమిటీవారు ఇండ్లచుట్టూతావున్న ఖాళీప్రదేశాన్ని సాగుచేసి కూరగాయలు, ధాన్యాదులు పండిస్తున్నారు. అందులో కొంచెం శక్తిగల వారు ఏదైనా వృత్తి తెలిసినవాడు ఆవిషయంలో మిగతావారికి సహాయం చేస్తూవుంటాడు. ఈ విధంగా చాలావరకు శరణాలయ స్వయం సహాయకంగా వుండేట్టు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.
ఇంతేకాకుండా శరణాలయ వాసులకు సాధారణంగా వస్తువుండే అస్వస్థతకు గాను కమిటీవారొక ఆస్పత్రిమాడా శరణాలయం ఆవరణలోనే నడుపుచున్నారు. ఇందులో సగటున రోజుకు నూరుమంది చికిత్సపొందుతూ వుంటారు. తిరుపతిలో ప్రఖ్యాత వైద్యులైన డా॥ యస్. శ్రీనివాసరావుగారు ఈ ఆస్పత్రిలో గౌరవవైద్యులుగా పని చేస్తున్నారు.

తాడేపల్లిగూడెము

ఆగస్టు 11:— తాడేపల్లిగూడెము తాలూకా ఆరోగ్యశాఖాధికారిగా పని చేయుచున్న శ్రీ పాలఖోడేటి రామలింగేశ్వరరావుగారు ఆహారములు ఇన్‌స్పెక్టరుగా బదిలీ కాబడినందున వారి గౌరవార్థము జొన్నూరు సుబ్బరాయగారికి నేడు అల్పాహారవిందు చేసిరి. భీమవరము డిప్యూటీ కలెక్టరు శ్రీ తోమసుగారున్ను స్థానికోద్యోగస్థులందరున్ను విందులో పాల్గొనిరి.

కల్ప ఔషధాలు యెప్పుడు తప్పిపోవు

అతిమూత్రం, కీళ్లవాతం, ఉబ్బసం, పక్షవాయు, రక్తపుపోటు, అగ్నిమాంద్యం, తదితర అన్నిరకాల స్త్రీలవ్యాధులకు, దీర్ఘవ్యాధులకు, తప్పక గుణమిచ్చును.
ధాతుపుష్టికి స్వయముగా చికిత్సచేయువలసి యున్నది. గుణం కనిపించకపోతే సొమ్ము వాపసుచేస్తాము. నేరుగా సంప్రతించవచ్చును. లేక వ్రాసుకొనవచ్చును.
కల్ప పండిత ఇ. శ్రీనివాసాచారి,
నాగేశ్వరరావురోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు.

సరస్వతీ పాకెట్ డిక్షనరి

బజారులోనున్నవి ఈ మాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు విపరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్ద నిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రైవేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిసుల ఉపయోగకరము. పాకెట్టు సైజు. గ్లేజుకాగితాలు. 665 పేజీలు. గిల్టుకాలికో. జెల రు 1-8-0.
వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, అని వ్రాసేది.

సుకుమారమైన చర్మానికి
యెక్కువ రక్షణ కావాలి
ప్రతి కోమలమైన శిశువు చర్మాన్ని కూటి కూర సబ్బు Cuticura Soap కాపాడును.
Cuticura SOAP MEDICINAL TOILET
కూటి కూర సబ్బు
CUTICURA SOAP

ఆనంద బ్రదర్సు

మాన్యుఫాక్చరర్ల ఏజంట్లు, డిస్ట్రిబ్యూటర్లు:
334, తంబు చెట్టి వీధి,
జి. టి. మద్రాసు.
మా బొంబాయి ఆఫీసును ఈ క్రింది ప్రదేశమున స్థాపించితిమని తెల్పుటకు సంతసించుచున్నాము.
లాల్ గిర్ ఛేంబర్సు,
టాప్‌ఫ్లోర్ - టామరిండ్ లేన్,
ఫోర్టు - బొంబాయి.
టెలి { ఫోన్: 25668
గ్రాం: 'ANANDBROS' Bombay.
బెంగుళూరు ఆఫీసు: మైసూర్ బ్యాంక్ భవనములు, అవెన్యూరోడ్డు, బెంగుళూరు సిటీ.
డిపోలు: బెజవాడ & పోలాపూర్.

బి. ఒ. సి.
ప్రావిడెంటు ఫండ్సు

తమ పార్టు సెటిల్‌మెంటుకు యింకను దరఖాస్తుచేసుకోని మెంబర్లు వెంటనే దిగువ అడ్రసుకు వ్రాసి కొనవలెను.
చీఫ్ అకౌంటెంటు,
ది బర్మా ఆయిల్ కంపెనీ (ఇండియా ట్రేడింగ్)
లిమిటెడ్.
8, డల్‌హౌసీ స్క్వేర్ ఈస్ట్, కలకత్తా.
దరఖాస్తు చేసుకోటానికి ఆలస్యం చేస్తే, లాభం లేదు.
పై పెచ్చు డబ్బు చెల్లించడానికి కష్టం అధికమగును.
ఇదివరకే పార్టు సెటిల్‌మెంటు తీసుకున్న మెంబర్లు తిరిగి దరఖాస్తు చేసుకోనక్కరలేదు.



నూతన శాస్త్రీయ పద్ధతి...
సిరోలిన్ 'రోచ్'
దగ్గుపడిశమునకు మేల్రిన ఔషధము
సూచన: సిరోలిన్ బుడ్డియొకటికి రూ. 3-12-0 మాత్రమే

స్టేట్ కౌన్సిలు

(1-వ పేజి తరువాయి)

నొకదాని నేర్పరచి వ్యాపారంలో మంచి అనుభవం గడించిన పెద్దకు టుంబపు పెద్దలు. ఇందుకుగల "లిగల్" ప్రతిబంధకాలన్నిటిని తొలగించి, రాష్ట్రప్రభుత్వాల తాబేదారుగా ఉండకుండా భారత ప్రభుత్వం దేశీయ ప్రభుత్వంగ నడపటానికి సాహసించాలి.

శ్రీ వాస్తవ సమాధానం

ఆహారశాఖ క్రొత్తసభ్యుడు సర్ జ్వాలా ప్రసాద్ శ్రీవాస్తవగారు ఇల్లా చెప్పారు. "మన దేశంపేరిట మిమ్మల్ని అందర్నీ మాతో సహకారంచేసి సహాయం చెయ్యాలని అర్థిస్తున్నాను. అర్థించటమే కాదు. విధిగా అపేక్షిస్తున్నాను. ప్రజల, ప్రజానాయకుల ప్రభుత్వాల, సంస్థానాల సద్భావం, దేశాభిమానం లేందే ఏ సమస్యగూడా చెయ్యలేం. ఇందుకు శేనుగాని, మాశాఖ వాళ్లుగాని వల్లుజాచుకోమని చెబుతున్నాను.

ప్రజాభీష్టం ప్రకారం నడుస్తామనీ, విపరీతలాభాలు తియ్యటానికి ప్రయత్నించేవారిని దయచూసేది లేదని ఖండితంగా చెబుతున్నాను. భారతదేశ మంతటికీ ఒకపద్ధతి అవలంబిస్తాం. ఉన్నదానితో సంతృప్తి పడను. కార్యభార మెంతటిదైనా నిస్పృహను చెందేదిలేదని చాటుతున్నాను. ఆకలితో చెలగాటం తగదు. చులకన అంతకన్న చెయ్యరాదు. భారతప్రభ్యుతం దీన్ని నిర్లక్ష్యం చెయ్యటంలేదు. భగవంతుని సహాయంతో దేశం కోరేప్రకారం చెయ్యవలసిందంతా చేస్తామని విన్నవిస్తున్నాను. కార్యభారంలో మీ సహకారం సహాయం తప్పక నాకు లభించగలదనే ధైర్యంకద్దు (హర్షం)

తప్పులు తప్పవు

ఆహారశాఖలోకి నేనువచ్చి రెండురోజులు కాలేదు. నేనిందు రెండురోజుల పసిగుడ్డును. నేను త్వరలోనే పెరిగి పెద్దవాడనై స్వార్థత్యాగంతో వర్తించేవారి సహాయంతో ఈ సమస్యను పరిష్కరించగలనని కృతనిశ్చయుడనైతిని. ఇది మహాసమస్య అవటంవల్ల ప్రభుత్వం తప్పులుచేసి ఉండవచ్చు. గుణపాఠాలుగూడా నేర్చుకుంది. ఆ పాఠాలు మరచిపోదు. ఇల్లాంటి సమస్యలో తప్పులుచెయ్యకుండా ఎవరైనా బయటపడగలరేమో ఆలోచించండి.

దిగుమతులు ప్రతిబంధకాలు

ఈ సమస్యలో అధికారేతరులు తోడ్పడాలని నా ప్రతిపాదన. ఇందుకు త్వరలోనే చర్యతీసుకుంటాను. దిగుమతుల విషయమై సభవారు గావించిన సూచనలను అలిస్తాను. బ్రిటిషుప్రభుత్వానికి ఈవిషయమై వ్రాశాం ఈ సంకల్పం మనకొక్కళ్లకే ఉంటే చాలదు. రవాణాసౌకర్యాలు, మారకము మొదలైన ప్రతిబంధకాలున్నాయి. వీటన్నిటిపై నా శాయశక్తులా కృషిచేస్తాను. భూస్వాములు పంటలు అభివృద్ధిచెయ్యటానికి ప్రత్యేకంగా శ్రద్ధతీసుకోవాలి. మనలో మనకెన్ని భేదాలున్నా మనసోదరుడు ఆకలితో మాడరాదని మన అందరి అభిలాషనూ, భోజనశాలలో మనమంతా ఏకమైనట్లు ఈ ఆహారకార్యంలో మన విభేదాలనుమట్టు కట్టి పనిచేద్దాం.

శ్రీ కాలీర్ పొద్దాగారలు భారత ప్రభుత్వ నిస్సహాయతను ఖండించారు.

జనరల్ వుడ్ ప్రత్యుత్తరం

చర్చను ముగిస్తూ, ఆహారశాఖ కార్యదర్శి మేజర్ జనరల్ వుడ్ గారిల్లా చెప్పారు. దేశంలో అంతటా రేషనింగ్ వచ్చేదాకా కంట్రోలు ఇంకా కంట్రోలు ఇదే భారతి ప్రభుత్వవిధానం ఈ సంగతి ఇదివరకు ఎన్నోసార్లు ప్రజలకు విశదపరచేయున్నాం. అయినా మేమేదో దాచేశామని తిట్టడంలో నాకు అర్థం కనిపించలేదు.

ఇక్స్వేచ్ఛా వాణిజ్యమంటే ఊరికే కొనివేసి అమ్మివెయ్యటమేకాదు. రవాణా మొదలైనా ఆటంకాలు ఉంటయ్ అందువల్ల దీన్ని స్వేచ్ఛావాణిజ్యమని అనరాదు. ప్రభుత్వానికి అందరూ సహాయంచెయ్యాలి బొంబయిలోవలె దేశమంతటా రేషనింగ్ వచ్చినపుడు అనధికారసంఘాలు నెలకొల్పబడుతయ్. ఆ సంఘాలనుంచి ప్రతినిధులను కేంద్రానికి యెన్నుకుంటారు. దీని వివరాలు ఆహారధాన్యాల పద్ధతిని నిర్ణయించే సంఘం వారు ప్రకటిస్తారు.

ఎగుమతులు

ఈ సాలున మొదటి ఏడు మాసాల్లో ఆహారధాన్యాల ఎగుమతులు 100,000 తక్కువ. మామూలుగ ఈకాలంలో 75,000 టన్నులు ఎగుమతి చెయ్యబడేవి. యిక బెంగాల్‌లోని కలకత్తా రేవుకుండా 1942 ఏప్రిల్‌నుంచి 1943 ఫిబ్రవరి వరకు జరిగిన ఆహారధాన్యాల ఎగుమతి 48,480 టన్నులు. తరువాత జరిగిన యెగుమతి బెంగాల్ పంటకానే కాదు. ఎగుమతి సరుకు 30,000 టన్నులలో 27,000 టన్నులు బెంగాల్‌నే అమ్మబడెను. మిగిలినదానిలో ఒక 100 టన్నులు మాత్రమే సైన్యమునకు యివ్వబడెను.

బెంగాలుకు సహాయం

1492లో డిఫెన్సు సర్వీసుల కోసం 7,000 టన్నులు బెంగాలులో కొనబడెను. 1943 లో కొనలేదు.

సాధ్యమైనంత త్వరలో బెంగాల్‌కు ఎగుమతులు పంపటానికి భారత ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తోంది. రైలు మార్గములు వరదలవల్ల పోవుటవల్ల రవాణాకు ఆటంకములు గల్గినవి. రోజుకు 60 మొదలు 90 వరకు వ్యాగన్ల సరుకు పంపబడుచున్నవి. సముద్రమార్గము ద్వారాగూడా సరుకు చేరుచున్నది.

ఇక ఇతర దేశాలనుంచి దిగుమతులకు ప్రయత్నములు జరుగుచున్నవి. బ్రిటిషు ప్రభుత్వము సానుభూతితో ఉండినా యుద్ధము జరుగుతోందన్న అంశము సభవారు మరువరాదు.

రాష్ట్రాలలో ఉత్పత్తి, వాడుకను గూర్చి సరిగా లెక్కలు లేందున ఇక్కడ ఇబ్బంది ఏర్పడినది. ఇప్పుడు కొచ్చిను తిరువాంకూరు వాసులకు 33% మాత్రమే అవసరమునకు అక్కడ లభించుచున్నది.

ఈ రెండు సంస్థానాలకు నెలకు 20,000 టన్నుల ఆహారపదార్థాలు భారత ప్రభుత్వమువారు పంపుచున్నారు.

అంతటితో సభ రేపటికి వాయిదా వేయబడెను.

ఆంధ్రాభ్యుదయం

క్రైస్తవ కళాశాల ఆం, భా. సమాజంలో ఉపన్యాసాలు

చెన్నపురి, ఆగస్టు 14:—

మద్రాసు క్రైస్తవకళాశాల ఆంధ్ర భాషాభిరంజక సమాజ ప్రారంభోత్సవం నిన్న సాయంత్రం శ్రీ పిఠాపురం యువరాజాగారి అధ్యక్షతను తాంబరంలో జరిగింది. డా॥ గిడుగు సీతాపతిగారు ఆంధ్రాభ్యుదయాన్నిగూర్చి ఉపన్యసించారు.

డా॥ సీతాపతి ఉపన్యాసం

"ఆంధ్రాభ్యుదయాన్ని మనం వాంఛిస్తున్నాం. ఒక జాతిగాని ఒక సంఘంగాని ఒకవ్యక్తిగాని అభ్యుదయాన్ని కోరుతున్నారంటే అంతర్గతంగా ఏదో కొంత కొరత వున్నదన్నమాట. భారతసంస్కృతి, నాగరికత విజ్ఞానము ఉత్కృష్టమైన వనుటవల్ల ఈ దేశంలో పుట్టిన ప్రతిభారతీయుడూ గర్వించవలసింది.

అభ్యుదయమే లక్ష్యం కావాలి

జీవితంలో ఏరంగంలోగాని ముందుకు పోకుండా సంకెళ్లు ఉండరాదు. ఆంధ్రులకు 20, 25 ఏండ్లనుంచీ తిరిగి అభ్యుదయం పాదాలనే అభిలాష కలిగింది. ప్రతిరంగంలోనూ స్వేచ్ఛకోసం తపిస్తున్నారు. నిజంగా ఏరోజు కారోజు కొంత మనం ముందుకు పోతున్నాం. మీరుగూడా దానిని అవగతం చేసుకొని, మీ లేపని చేసినా, ఆ లక్ష్యాన్ని దృష్టి పెట్టుకొని కృషిచేస్తే ఆంధ్రాభ్యుదయం అంత అసాధ్యమైనది కాదు. ఆంధ్ర అభ్యుదయ మెప్పుడైతే సాధ్యమైందో, భారత జాతీయాభ్యుదయం గూడా సిద్ధించినట్టే.

శ్రీ పిఠాపురం యువరాజాగారు

మీరు మీ విద్యను ముగించి జీవిత రంగంలో ప్రవేశించేప్పుడు మిమ్మల్ని ఎదుర్కొనే ఒడుదుడుకులను ఎదుర్కొనగల మన స్థైర్యాన్ని దేహదార్ఢ్యాన్ని పెంపొందించుకుంటేగాని ప్రయోజనంలేదు. ఈ యుద్ధం కొంతకాలంలో ముగిసినా, దీని తరువాత ఆర్థిక సంపదకోసం ఒక యుద్ధం, దాని తరువాత రంగుజాతులకు శ్వేతజాతులకు యుద్ధం జరుగుతుందని నాఅభిప్రాయం. ఇల్లాంటి యుద్ధాలను ఎదుర్కొని విశ్వరంగంలో నిలచి అభ్యున్నతి పొందటానికి తగిన ఉత్సాహం, ఉద్రేకం, దీక్షకలిగి ఉత్తమ మానవులుగాను ఉత్తమ ఆంధ్రులుగాను రావటానికి మీరు సంసిద్ధులైతే, ఆంధ్ర ఔన్నత్యం, ఆంధ్ర కల్యాణం, విశ్వఔన్నత్యం, విశ్వకల్యాణం తప్పక చేకూరగలవు.

శ్రీ జగత్పతిగారి అభివందనాలతో సభ ముగిసింది.

ఆంధ్రవిజ్ఞాన సమితి

మదరాసు, ఆగస్టు 14:—

15 వ తేదీ ఆదివారం సాయంకాలం 6-30 గంటలకు పై సమితి యాజమాన్యమున (4/4 వెస్టుకాత్ రోడ్డు) సమితి భవనమున శ్రీ వి. యస్. శర్మగారు "విద్యావ్యాప్తి-జాతీయత"ను గురించి ఉపన్యసింతురు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 14:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిక్‌పప్పు ఆఫీసురకం	
,, ,, ,,	82-0-0 84-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	స్టాకులేదు
ఎక్స్‌పెల్లర్	163-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	15-0-9
ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	190-0-0

పక్కెర

కాన్పూరు	43-15-3 46-5-9

ఇండియన్ బాంకు, లిమిటెడ్.

డైరెక్టర్ల డెబ్బదిమూడవ నివేదిక.

1. 1943 సం. జూన్ 30 వ తేదీతో అంతమైన అర్ధసంవత్సరమునకు బ్యాంకుయొక్క ఆస్తులు, అప్పులు, లాభనష్టములఖాతాల తాత్కాలికపు స్టేటుమెంటు డైరెక్టర్లు సంతోష పూర్వకముగా నివేదించుచున్నారు. ఆడిటర్ల నివేదికకూడ జతపర్చబడినది.

2. స్టేట్‌మెంటులోని మొత్తములు: అర్ధసంవత్సరానికి వచ్చిన నికరలాభము మొత్తము రు. 5,40,129 13 11
గత సంవత్సరంనుంచి బ్రాట్‌లో వరు చేయబడినది రు. 28,421 4 4
మొత్తము రు 5,68,551 2 3

డైరెక్టర్లు యీ మొత్తమును యీ దిగువరీతిగ పంపకము చేయదలచిరి:—

1943 సం॥ జూన్ 30-వ తేదీతో అంతమగు అర్ధ సంవత్సరమునకు ఆదాయపుపన్ను లేకుండా సంవత్సరానికి నూటికి రు. 10 చొప్పున తాత్కాలికపు డివిడెండును చెల్లించదలచిన మొత్తము	రు.	1,30,000 0 0
రిజర్వుఫండును రు. 29 లక్షలకు పెంచుటకు చేర్చిన మొత్తము	రు.	98,200 0 0
జరుగుచున్న అర్ధ సం॥ నకు ఫార్వర్డుచేయు మొత్తము	రు.	3,40,351 2 3
మొత్తము ...	రు.	5,68,551 2 3

3. ఈ అర్ధసంవత్సరపు నివేదికలో బ్యాంకురేటు మారకుండా 3% కు ఆట్లే యున్నది.

4. ఈ అర్ధసంవత్సరములో మెంగుహూరులో ఒక బ్రాంచి వాంటురోడ్డు (మద్రాసు) కోయిల్‌పట్టి, రేపల్లెలలో సబ్ ఆఫీసులు తెరువబడినవి.

5. ఆయవ్యయ పట్టికలో చూపినట్లు ఈ అర్ధసంవత్సరములో బ్యాంకు వ్యాపారము తృప్తికరముగా జరిగినది. దానియొక్క ఫలితములుగూడ బాగా యున్నవి. ఇంతవరకు యీ బ్యాంకుకు చేకూరినదానిలో యీ అర్ధ సంవత్సరములోని లాభము అధికంగా వున్నదని తెల్పుటకు సంతసించుచున్నాము.

1943 సం॥ జూన్ 30-వ తేదీవరకు ఆయవ్యయ పట్టిక.

అప్పులు

	రు.	అ.	పై.	రు.	అ.	పై.
మూలధనము:—						
అనుమతిపొందిన మూలధనము:						
ఒక్కొక్కటి రు 100 ల వంతున 1,00,000 షేర్లు...	1,00,00,000	0	0			
నగదుకు చందావేయబడి జారీచేయబడిన మూలధనము:						
ఒక్కొక్కటి రు 100 ల చొ॥న 60,000 షేర్లు ...	60,00,000	0	0			
పిల్వబడి చెల్లించబడిన మూలధనము:						
షేరు 1-కి 100 ల చొ॥న 12,000 షేర్లు ...	12,00,000	0	0			
షేరు 1-కి రు 50 చొ॥న 20,000 షేర్లు ...	10,00,000	0	0			
షేరు 1-కి రు 20 ల చొ॥ 28,000 షేర్లు రు 5,60,000 0 0						
బాకీయున్న కాల్సు మినహా ... రు 2,663 3 1	5,57,336	12	11			
				27,57,336	12	11
రిజర్వు ఫండు				28,01,800	0	0
పన్నులకు ప్రావిజను				42,293	11	5
డిపాజిట్లు:—ఫిక్సెడ్, కరెంటు, సేవింగ్సుబ్యాంకు, క్యాష్ సర్టిఫికెట్లు, పిబ్బందిహామీ, కంటిన్‌జెన్సీ తదితరఖాతాలు				6,98,54,792	12	4
తీసికొనని డివిడెండ్లు				28,852	14	10
ఎదురుగా చూపినప్రకారం వసూలుకావలసిన బిల్లులు ...				46,38,842	4	0
బిల్లులమీద రిబేటులు				2,720	8	0
చెల్లించవలసిన డ్రాఫ్టులు, టి. టి. లు				19,49,150	15	10
ఎదురుగా చూపినప్రకారం నెగోషియేట్ చేయబడిన విదేశ బిల్లుల లెటర్సు ఆఫ్ క్రెడిట్‌పైన, లయబిలిటి ...				1,59,210	11	9
బ్రాంచి పరిష్కారం				11,94,879	7	2
చిల్లరలు				1,47,056	15	2
లాభ, నష్టాల ఖాతా:						
బ్రాట్‌వరు నిలవ	28,421	4	4			
30-6-43 తో అంతమైన అర్ధ సం॥రమునకు నికరలాభం	5,40,129	13	11			
				5,68,551	2	3
మొత్తము ...				8,41,45,488	3	8

ఆస్తులు

రుణములు, అడ్వాన్సులు, నగదు క్రెడిట్లు, ఓవర్‌డ్రాఫ్టులు, డిస్కౌంటుచేసికొన్న బిల్లులు, కొన్నబిల్లులు తాత్కాలికపు ఓవర్‌డ్రాఫ్టులు, యితర అప్పులు:						3,93,69,334 13 11
1913 ఇండియన్ కంపెనీస్ అక్టు 7 ప్రకారం వివరములు.						
1. బ్యాంకుకు పూర్తిగా హామీలుయున్న బాకీలు ...			3,05,69,227	14	1	
2. బ్యాంకుకు దిగువ హామీలుయున్న బాకీలు						
(ఏ) జాయంటు మరియు వేర్వేరు ప్రోనోట్లు ...			18,04,028	6	1	
(బి) ఒకే సంతకము కలిగిన వేర్వేరు ప్రోనోట్లు ...			18,30,907	6	5	
(సి) డిస్కౌంటుచేసిన బిల్లులు, కొన్నబిల్లు, పరిపక్వమైన బిల్లు సహా ...			50,33,305	4	10	
(డి) ప్రోనోట్లు కాకుండ, తాత్కాలికపు ఓవర్‌డ్రాఫ్టులు, యితర అప్పులు ...			81,865	14	6	
3. అనుమానంగాయున్నట్టి గాని రానట్టి గాని బాకీలు						లేవు
పై ఆయిటములలో దిగువ తెలిపినవి చేరియున్నవి:						
ఏ. డైరెక్టర్లనుండి రావలసిన అప్పులు:						
(i) పూర్తి హామీకలవి, డైరెక్టరుభాగస్థుడుగానున్న కంపెనీలనుండి రావలసిన అప్పులు, లేక కొన్న డాక్యుమెంటరీ బిల్లుపై రావలసిన అప్పులు ...			1,16,842	13	1	
(ii) ఒకేసంతకముకలిగిన ప్రోనోట్లు లేక బిల్లులు ...			11,578	15	4	
(iii) కొన్న డ్రాఫ్టులు, బిల్లులు, తాత్కాలికపు ఓవర్‌డ్రాఫ్టులు			72,134	6	8	
బి. ఇతర ఉద్యోగుల నుండి రావలసిన బాకీలు ...			6,919	10	8	
(ఈ అర్ధ సం॥లో ఓవర్‌డ్రాఫ్టులమీద గరిష్టమైన నిలవలు, డైరెక్టర్లకు యితర ఖాతాలపై యిచ్చిన అడ్వాన్సులు, (ఏ) హామీ మీద రు 71-313-2-0 (బి) స్వంత హామీమీద రు 94,688-12-9. కార్యదర్శికి అడ్వాన్సులేదు.)						
బ్యాంకు బిల్డింగ్సు:						
31-12-1942 వరకు ఖరీదు			3,40,858	0	9	
31-12-1942 వరకు రైట్ ఆఫ్ చేసిన తరుగుదల ...			1,90,858	0	9	1,50,000 0
నేఫులు, ఫర్నీచరు:						
31-12-1942 వరకు ఖరీదు	రు. 2,50,402	14	8			
అర్ధ॥ సం॥లో చేర్చినవి	రు 3,405	3	6	2,53,808	2	2
అర్ధ॥ సం॥లో మినహాయింపులు	రు. 914	6	6			
30-6-1943 వరకు రైట్ ఆఫ్ చేసిన తరుగుదల	రు. 1,04,534	2	9	1,05,448	9	3
పుస్తకములు, స్టేషనరి						1,48,359 8 11
ఎదురుగా చూపినప్రకారం వసూలుకావలసిన బిల్లులు ...						2,03,811 0 11
నెగోషియేట్ చేసిన విదేశబిల్లులు, లెటర్సు ఆఫ్ క్రెడిట్ పై కస్టమర్ల లయబిలిటీ						46,38,842 4 0
చిల్లరలు						1,59,210 11 9
						2,50,931 3 11
పెట్టుబడులు:—						
ఇండియాగవర్నమెంటు, రాష్ట్రీయప్రభుత్వము, తదితర ట్రస్టు సెక్యూరిటీలు, రు. 2,04,88,200 ఫేస్ వాల్యూగలవి			2,03,12,740	13	2	
మైసూరుస్టేట్ బెర్మినబుల్ లోనులు, మైసూరు మునిసిపల్ డిబెంచర్లు రు. 3,39,966 10 8 ఫేస్ వాల్యు గలవి			3,45,481	10	8	
(రెంటియొక్క మార్కెటువిలువ రు 2,06,36,026 14 8)						
మైసూరుస్టేట్ సేవింగ్సుబ్యాంకు అకౌంటులోను, ట్రావెన్కూరు స్టేట్ ట్రెజరీలోను డిపాజిటు ...			22,040	3	9	
స్థిరాస్తులు			25,395	0	0	
రిజర్వుబ్యాంకు షేర్లు, జాయింట్ స్టాక్ కంపెనీల డిబెంచర్లు ఖరీదు			10,500	0	0	2,07,16,157 11 7
పెట్టుబడులపై కూడిన వడ్డీ						1,51,901 14 4
షెడ్యూల్డుబ్యాంకులలో పిబ్బందిసెక్యూరిటీ డిపాజిటు ...			2,59,991	9	9	
మైసూరుస్టేట్ సెక్యూరిటీలలో పిబ్బందిసెక్యూరిటీ డిపాజిటు రు 2,10,000 ఫేస్ వాల్యు గలది ...			2,23,506	4	0	4,83,497 13 9
నోజరులో నిలవ			49,62,709	12	2	
బ్యాంకర్సువద్ద కరెంటు అకౌంటులో			1,29,10,781	4	5	1,78,73,441 0 7
మొత్తము ...						8,41,45,488 3 8

Dr. 1943 సం॥రము జూన్ 30-వ తేదితో అంతమైన అర్ధ సం॥రపు లాభనష్టముల ఖాతా. Cr.

	రు.	అ.	పై.		రు.	అ.	పై.
డిపాజిటర్లు, బ్యాంకర్ల వడ్డీ	3,30,421	4	11	వడ్డీ (అనుమానముగానుండి రాని బాకీలకు కంటెంజెన్సీ ఖాతాలో యేర్పాటు చేసిన తర్వాత)	9,64,896	13	5
జీతాలు, గ్రాట్యూయిటీ, బోనస్	2,55,939	11	8	డిస్కౌంటు, (రిబేటుకు లోబడి)	10,264	15	11
పన్నులు	4,554	14	8	యెక్స్‌ఛేంజి, కమీషను	2,30,966	7	0
అద్దెలు, యిన్సూరెన్సులు	32,499	1	6	అద్దె, గిడ్డంగి చార్జీలు, యితరచిల్లర ఆదాయం	52,261	1	1
డైరెక్టర్ల రుసుములు	3,075	0	0	పెట్టుబడుల విక్రయంలో లేదా	22,946	14	0
ఆడిటర్లు, లీగల్ అడ్వయిజర్లు, తదితరుల రుసుములు	2,050	0	0				
పుస్తకములు, స్టేషనరి	23,561	12	2				
కమ్యూనికేషనులు	32,572	3	11				
తరుగుదల	6,877	5	11				
యితర చార్జీలు	49,654	15	2				
నికరలాభము	5,40,129	13	11				
మొత్తము రు	12,81,386	3	5	మొత్తము రు.	12,81,386	3	5

కే. పి. సుందరంఅయ్యర్, అకౌంటెంటు. ఎన్. గోపాలఅయ్యర్, కార్యదర్శి.

కే. బాలసుబ్రహ్మణ్యఅయ్యర్, సి. వి. వెంకటరమణఅయ్యంగార్, పి. ఎస్. సత్యనారాయణచెట్టియార్, టి. రంగనాథమేహతా, ఎస్ ఆర్ యం. నిటి ఎస్. పభారత్నంచెట్టియార్, ఓ. ఏ. పి. ఆర్ యం. అరుణాచలంచెట్టియార్, పురుషోత్తందాస్ గోకల్‌దాస్, కే. ఎస్. రామస్వామిశాస్త్రి, ఎ. పి. టి. వి. వి. అరుణాచలంచెట్టియార్, ఎ. ఎం. ఎం. మురుగప్పచెట్టియార్, కే. వి. ఎయల్ ఆర్ యం రామనాథన్ చెట్టియార్—డైరెక్టర్లు.

ఆడిటర్ల నివేదిక

హెడ్ ఆఫీసులోని పుస్తకములతోనున్న బ్రాంచీల సబ్ ఆఫీసులనుండి వచ్చిన పర్టిఫైడ్ రిటరన్సుతోను, పై ఆయవ్యయపట్టికను, లాభనష్టములఖాతాను, పరీక్షించినాము. హెడ్ ఆఫీసు సెక్యూరిటీలను, మద్రాసులోని నగదును పరిశీలించినాము. మాకు కావలసిన సంజాయిషీలు వివరములు తెలిసికొన్నాము. మా యాభిప్రాయములో, పై ఆయవ్యయపట్టిక, లాభనష్టములఖాతా చట్టము ననుసరించి తయారుచేయబడినవి. పై ఆయవ్యయపట్టికలో పెనాంగు బ్రాంచి ఆస్తులు అప్పులు చేర్చలేదు. పైన తెలిపినవివరములకు లోబడి, సదరు ఆదాయవ్యయపట్టిక, బ్యాంకు పుస్తకములప్రకారమున్నూ మాకు యివ్వబడిన సంజాయిషీనిబట్టియున్నూ బ్యాంకుయొక్క యథార్థపరిస్థితులను తెలియపరచుచున్నది. 1913 వ॥ ఇండియన్ కంపెనీస్ అక్టు 130 సెక్షన్ ప్రకారము బ్యాంకులో లెక్కలపుస్తకము లుంచబడినవి.

ఇండియన్ బ్యాంకు బిల్డింగ్సు, మద్రాసు 9-8-1943. ఎం కే. దండేకార్ అండ్ కో., రిజిస్టర్డు అకౌంటెంట్లు. కరీకార్ అండ్ సూరి, రిజిస్టర్డు అకౌంటెంట్లు—ఆడిటర్లు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.